

భానుడి భగభగ..

- మండలంలో మండుతున్న ఎండలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో సూర్య ప్రతాపం మొదలైంది. ఎండల తీవ్రత రోజురోజుకు అధికమవుతోంది. పది రోజుల్లో 10డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో జనం తల్లడిల్లుతున్నారు. బుధవారం 38.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 38.2 డిగ్రీలు నమోదు కావడం విశేషం. ఉదయం 9 గంటలకే భానుడు భగభగలు మొదలై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి. పనులమీద బయటకు వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో గ్రామాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వాహనాల రాకపోకలు లేక రోడ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.



18న ప్రపంచ వారసత్వ దినోత్సవం

- ఉత్సవాలు విజయవంతం చేయాలి
- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ఏప్రిల్ 18 ప్రపంచ వారసత్వ దినోత్సవం ఉత్సవాలను పురస్కరించుకొని రామప్ప దేవాలయ ప్రాంగణంలో జరగనున్న సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరల్డ్ హెరిటేజ్ దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయిలో జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, రాష్ట్ర జల వనరుల సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్, రామప్ప హెరిటేజ్ ట్రస్ట్ కోఆర్డినేటర్ పాండు రంగారావు, గ్రంథాలయ చైర్మన్ పొరిక గోవిందనాయక్‌తో కలిసి శిల్పం, వర్ణం, కృష్ణం పోస్టర్‌ను ఇలా త్రిపాఠి ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 18న రామప్ప దేవాలయ ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు చాలా గొప్పగా జరుగనున్నాయని తెలిపారు. రామప్ప దేవాలయం యునెస్కో గుర్తింపు పొందిన నేపథ్యంలో దేవాలయ గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తింపజేసేందుకు ఈ ప్రపంచ వారసత్వ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్థానికులు ఉచితంగా వెజిటేరియన్ స్టాల్స్, హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఉంటుందన్నారు. శిల్పం వర్ణం, కృష్ణం పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు యువజన సర్వీసులశాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులతో పాటు సినీ సంగీత దర్శకులు తమన్, ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ... సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరుగనున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జల వనరుల సంస్థ చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య చొరవతో వరల్డ్ హెరిటేజ్‌తోపాటు క్లైమేట్ అవేర్నెస్ తీసుకురావడానికి రామప్ప దేవాలయ ప్రాంగణంలో ఈనెల 18న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వం తరఫున జరుపుతున్నామని తెలిపారు. ప్రసాద్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం రూ.15 కోట్లు దేవాలయ అభివృద్ధికి మంజూరు చేసిందని తెలిపారు. ఉష్ణోగ్రత స్థితి ఎక్కువ పెరుగుతున్నందున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రకృతిని కాపాడేందుకు రామప్ప ఆలయ పరిసరాల్లో ప్లాస్టిక్ నిర్మూలించుకుని, రామప్ప పరిసరాల చుట్టూ పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ వరల్డ్ హెరిటేజ్ కార్యక్రమంలో స్థానిక కళాకారులకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ... ఈ కార్యక్రమంలో డీఆర్వో కే రమాదేవి, జెడ్పీ సీఈఓ ప్రసన్న రాణి, వెంకటాపూర్ జెడ్పీటీసీ గై రుద్రమదేవి, ఎంపీపీ బుర్ర రజిత, ... ఎండీవో శ్రీనివాస్, ఎంపీఓ, తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల స్థలాల పేదలను వెంటనే గుర్తించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

ఇండ్ల స్థలాల లేని పేదలను వెంటనే గుర్తించాలని సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కాటాపూర్ లో బుధవారం ఇండ్ల స్థలాల పోరాట కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ కాటాపూర్ లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిలో సుమారు నాలుగు ఎకరాల భూమిని ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసినట్లు ఉన్నదని అన్నారు. ... పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. ... గ్రామ సభ జరిపి అర్హులను గుర్తిస్తామని వెల్లడించినా, ... పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ... ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదిలి చిట్టిబాబు, గొంది రాజేష్, తాడ్వాయి మండల కన్వీనర్ దుగ్గి చిరంజీవి, ... తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
గురువారం 13 ఏప్రిల్ 2023

పార్కింగ్ స్థలాల్లోనే పార్కింగ్ చేయాలి

- కాజీపేట ఎస్సై ప్రమోద్‌కుమార్

నవతెలంగాణ కాజీపేట

వాహనాలు దొంగలించకుండా ఉండటానికి పార్కింగ్ స్థలాల్లో వాహనాల పార్కింగ్ చేయాలని కాజీపేట ఎస్సై ప్రమోద్‌కుమార్ అన్నారు. కాజీపేట పరిధిలో సూచన ఫ్లెక్సీలను బుధవారం ఎస్సై ప్రమోద్ కుమార్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో రైల్వే ఉద్యోగులు తమ విధులకు హాజరయ్యే క్రమంలో రైల్వే క్వార్టర్స్ వద్ద ఇసుక డంపు వాటర్ ట్యాంకు వద్ద అనాధికారికంగా ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసి విధులకు వెళ్తున్నారన్నారు. ఇదే అదునుగా బైకు దొంగలు వాహనాలను దొంగిలించి వెళ్తున్నారన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు మూడు రోజుల క్రితం కేసు నమోదు చేశామన్నారు. ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తే గుర్తు తెలియని దొంగలు ద్విచక్ర వాహనాలను దొంగిలించే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు తప్పనిసరిగా అధికారిక పార్కింగ్ స్థలాలలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు.

వరి కోతలు షురూ....

- ప్రారంభానికి నోచుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- మధ్య దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- కల్లాల్లోనే కాంటాలు...

నవతెలంగాణ-పాలకుర్తి

ముఖ్యులు, అకాల వర్షాలు, ఈదురుగాలుల బెదడతో బెంబేలెత్తుతున్న రైతన్న రబీలో సాగు చేసుకున్న వరి పంటను కోయడం ప్రారంభించినప్పటికీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. ... రైతన్నలు దడ పుట్టిస్తోంది. ... రైతులు 10 రోజులుగా వరి కోతలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర కల్పించిన ప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. ఇదే అదునుగా మధ్య దళారులు అందిన కాడికి దోచుకుంటూ ఆరకొర ధరలతో కల్లాల్లోనే కాంటాలు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సుమారు రూ.2000 ఉన్నప్పటికీ మధ్య దళారులు మాత్రం రూ.1550 నుండి రూ.1600 కొనుగోళ్లు చేస్తున్నారు. సాగు చేసిన రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టినప్పటికీ వరికి అనేక రకాల తెగుళ్లు రావడంతో వరి పంట కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలో దళారీలు రూ.100 నుండి రూ.200 లాభంతో కొనాల్సి ఉన్నప్పటికీ ఏకంగా రూ.400 నుండి రూ.500 వరకు కోతలు విధించడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వ్యవసాయ మార్కెట్లో రూ. 1650 నుండి రూ.1750 వరకు మద్దతు ధర ఉన్నప్పటికీ ధాన్యం తరలించేందుకు వాహనాల ఖర్చు రైతులకు భారంగా మారింది. రబీ సీజన్‌లో జనగామ జిల్లాలోని రైతులు 1,92,000 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సొసైటీలు, ఐకేపీ ఆధ్వర్యంలో 190 నుండి 200 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. అయినప్పటికీ నేటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దీంతో కోసిన ధాన్యాన్ని మధ్య దళారీలు గద్దల తన్నుకు పోతున్న పరిస్థితి నెలకొంది. ఈ సీజన్‌లో పంటకు మద్దతు ధర కల్పించడంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతులు వేడుకుంటున్నారు.





త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. రైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుంది. ప్రభుత్వం ప్రారంభించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలి. మధ్య దళారీలకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ అనంతరం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. వరి కోతలను పూర్తి చేసుకున్న రైతులు, ప్రారంభించనున్న రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించేందుకు సిద్ధంగా ఉండాలి

\- పాల్ సింగ్‌నాయక్, తహసీల్దార్, పాలకుర్తి

రెండు రోజులుగా కరెంటు లేక మంచినీటి కటకట..

- ఇదీ పోచాపూర్ మినీ గురుకులం విద్యార్థినిల దుస్థితి...
- ఆడిట్ పేరుతో మూడు రోజులుగా ప్రిన్సిపాల్ గైర్హాజర్
- బావి నుండి నీరు మోసుకొచ్చుకుంటున్న విద్యార్థినిలు

నవతెలంగాణ -తాడ్వాయి





మండలంలోని బంధాల ఏజెన్సీలో ని పోచాపూర్ లోఉన్న మినీ గురుకులం విద్యార్థినిల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆడిట్ ఉంద ని సాకుతో ప్రిన్సిపాల్ వీరేశం స్వాతి గత మూడు రోజుల నుండి పోచాపూర్ మినీ గురుకులానికి పోకుండా గైరాజర్లో ఉంది. మినీ గురుకులంలో కరెంటు లేక బోరు పనిచేయక మంచినీరు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారు. మినీ గురుకులంలో ఉన్న చిన్న చిన్న ఆదివాసి పిల్లలు బావి వద్దకు పోయి, ఒక వర్కర్ నీళ్లు తోడుతుంటే, నీళ్లు తెచ్చుకొని కాలం వెల్లతీసుకుంటున్నారు. ఆ పాత బావి దాని చుట్టూ చెట్లు విపరీతంగా పెరిగాయి. పాములు తేళ్లు ఉండటంతో నివాసాలు ఉండే అవకాశాలు కూడా ఉన్నాయి. బావి చుట్టూ భూమి గుడి విద్యార్థులు నీళ్లు మోసుకుంటూ చదువుకుంటున్నారు. చిన్నపిల్లలు కాబట్టి బావిలో పడిపోయే అవకాశాలు కూడా ఉన్నాయి. మినీ గురుకులంలో బోరుబావితోపాటు ఒక చేతిపంపు కూడా ఉందాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. రాత్రి కాగానే విద్యార్థినిలు చీకటిలో నీటి సౌకర్యం లేకుండా బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులు, కలెక్టర్ పట్టించుకొని పరిశీలించి, మినీ గురుకులం విద్యార్థులకు తగు న్యాయం చేయాలని లింగాల- బంధాల ఏజెన్సీ ఆదివాసి ప్రజలు కోరుతున్నారు.



నిషేధిత మావోయిస్టులకు సహకరించొద్దు

- జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ -మహాముత్తారం

నిషేధిత మావోయిస్టులకు ప్రజలు, గొత్తి కోయ ప్రజలు సహకరించవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన అడవి మహాముత్తారం మండలం సింగారం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన మడుగు, దండేపల్లి గొత్తికోయ గుంపుల నుంచి 300 మంది వైద్య శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం, పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. గొత్తి కోయలు, మారుమూల గ్రామాల ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ... ఈ కార్యక్రమంలో ఓఎస్డీ అశోక్ కుమార్, కాటారం డీఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి, సీఐ రంజిత్ రావు, ఎస్ఐలు ... తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ప్రతిఘటించి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-చిట్యాల




అంబేద్కర్ పూలే ఆశయాలను కొనసాగిస్తూ మనువాదాన్ని ప్రతిఘటిద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందామని డీవైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి 30 వరకు అంబేద్కర్, మహాత్మ జ్యోతి పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో బైక్ యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ బైక్ యాత్ర బుధవారం చిట్యాలకు చేరుకుంది. ... ఈ కార్యక్రమంలో ... తదితరులు పాల్గొన్నారు.

14న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ ఈనెల 14న మంచిర్యాల జిల్లాలో చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ రావు మాట్లాడారు. ... ఈ కార్యక్రమంలో ... తదితరులు పాల్గొన్నారు.

కవులకు పుట్టినిల్లు తెలంగాణ

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్
- జిల్లా గ్రంథాలయంలో ఘనంగా కవి సమ్మేళనం

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్రం కవులకు, కళలకు పుట్టినిల్లని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని గ్రంథాలయంలో జరిగిన కవి సమ్మేళనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును తెలంగాణ సెక్రటేరియట్‌కు పెట్టడం దేశంలో ఎక్కడలేని విధంగా అంబేద్కర్ 125 అడుగుల కాంస్య భారీ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రమంతా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న కవి సమ్మేళనంలో భాగంగా జయశంకర్ జిల్లాలో కూడా జరుపుకోవడం సంతోషమని అన్నారు. కవులు కళాకారులు, విద్యార్థులు, మేధావులు గ్రంథాలయ పుస్తకాలు వాడుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ... మీదుగా శంకుస్థాపన చేసిన జిల్లా గ్రంథాలయ శాశ్వత భవన నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కోటి రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ... ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథ పాలకులు చంద్రమౌళి, శారద, శ్రీనివాస్, సిబ్బంది రాకేష్, కవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం పోరాడుదాం....

- 16న ములుగులో పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ : టీఎస్‌సీపీఎస్‌ఈయూ

నవతెలంగాణ - ములుగు

సిపిఎస్ రద్దు కై రాష్ట్ర వ్యాప్త కాన్స్టిట్యూషనల్ మార్చ్ లో భాగంగా ఏప్రిల్ 16 ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ నుండి గాంధీ విగ్రహం వరకు జరిగే మార్చ్ లో ప్రతి ఒక్క సీపీఎస్ ఉద్యోగి పాల్గొనాలని ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అన్నవరం రవికాంత్, మంకిడి రవి లు పిలుపునిచ్చారు. ... సీపీఎస్ ఉద్యోగులు ర్యాలీని విజయవంతం చేయడం ... అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ సంఘం గౌరవాధ్యక్షులు మధుసూదన్ ... తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల సమ్మె విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో బుధవారం భోజనవిరామ సమయంలో నిరసన తెలిపారు. టీఎస్‌పీఈ జేఏసీ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్, గవర్నమెంట్‌తో జరిగిన చర్చల్లో విఫలమైనందున ఈ నెల 17న విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు వెళ్తున్నామన్నారు. ఈ విషయంలో మేనేజ్మెంట్‌కు సమ్మె నోటీసు ఇచ్చినట్టు వారు తెలిపారు. నేడు ఏఎస్ఆర్ గార్డెన్ కుందురుపల్లిలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి వరంగల్, హనుమకొండ, జనగామ,జేబీపీఎల్, ములుగు, భూపాలపల్లి విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెకు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.





ఆపదలో ఆదుకునేది శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆపదలో ఉన్న వారిని ఆదుకునేది శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ అని బుసాపురం గ్రామ ప్రజలు అన్నారు. బుధవారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పాలెం రాజమల్లు కుటుంబానికి శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్ రూ.3వేల7 ఆర్థిక సహాయాన్ని అందించారు. రాజమల్లు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఏ పేద కుటుంబంలో ఏ ఆపద వచ్చిన శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ ఆదుకుంటున్నారని అన్నారు. ట్రస్ట్ సేవలు మరిచిపోలేమని గ్రామంలోని పేద కుటుంబాలన్నీ ట్రస్ట్ కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోట్రస్ట్ సభ్యులు, బుసాపురం గ్రామస్తులు ఇందారపు రమేష్, బాడిశ నవీన్,ఆది నారాయణ, గుమ్మల వీర స్వామి,మునిగెల మహేష్,కొమరం నితిన్, జానపట్ల జయరాజు,కనుకుంట్ల నాగరాజు,డిజే వెంకట్,గ్రామస్తులు బుద్దుల పైడి, బుద్దుల సంధ్య, బుద్దుల సుధాకర్, ఈసం లావణ్య, పేరమాండ్ల భాగ్య, తదితరులు పాల్గొన్నారు.



సంకల్పంతో చదివితే విజయం తథ్యం

• ప్రజా సేవకులు భూక్య దేవ్ సింగ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సంకల్పంతో చదివితే విజయం తథ్యం అని ప్రజాసేవకులు బూఖ్య దేవ్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుండి విచ్చేసిన నిరుద్యోగ యువత 60 మందికి గ్రూప్ 2, గ్రూప్ 4 స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజలలో మార్పు, విద్యార్థుల అభివృద్ధి, నిరుద్యోగుల భవిష్యత్తు కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల కోసం సమన్యాయ దిశగా రెండు సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని అన్నారు. గత సంవత్సరం 9000మందికి, ప్రస్తుతం సుమారు నాలుగువేల పైచిలుకు నిరుద్యోగ యువతకు నాణ్యమైన స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నానని అన్నారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి, రవి, రఘు, అనిల్, రాంకుమార్, రవిందర్ పాల్గొన్నారు.



నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి

వైయస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ టీఎస్ దివాకరను కలిసి వినతి పత్రం అందించారు. నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యువత నిరుద్యోగులు కీలక పాత్ర పోషించిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించింన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి హామీ అమలులో విఫలమైందన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో పలు దఫాలుగా నిరుద్యోగులకు అండగా దీక్షలు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రమేష్ భూపాలపల్లి మండల అధ్యక్షుడు నరేష్ జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి సారంగపాణి ,రమేష్, క్రాంతి, ప్రవీణ్ నరేందర్, శ్రీనివాస్ ,సంపత్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ అవకాశాలు కల్పించాలి : వైఎస్సార్‌టీపీ

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన వైయస్సార్‌టీపీ మండల శాఖ అధ్యక్షులు సొక్కం సదయ్య కోరారు. బుధవారం నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తహసిల్దార్ సాయిని సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగుల భవిష్యత్తు కోసం, వారికి జరుగు తున్న అన్యాయంపై తమ పార్టీ పోరాటాలు చేస్తున్నదన్నారు. జిల్లాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో నియామకాలు జరగకపోవడం దారుణమని అన్నారు. 2014 లో రాష్ట్రం ఆవిర్భవించాక నిరుద్యోగ సమస్యపై ఎటువంటి కార్యాచరణ రూపొందించకపోవడం ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. పెంట సంతోష్ దిండు భద్రయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో ఆర్థిక అభివృద్ధి

• ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఎక్కేలా ప్రాంతంలోని హెచ్‌ఎంటీసీలో చేపట్టే ఆయిల్ సాగుతో గిరిజనులు మరింత అభివృద్ధి చెందాలని ఐటీడీఏ పీవో అంకిత్ తెలిపారు. బుధవారం పివో ఎక్కిలహెచ్‌ఎంటీసీ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. కాగా 22 ఎకరాల్లో ఉన్న చెట్లు పొదలను తొలగించి సాగుకు సన్నద్ధం చేపించారు. కాగా హార్టికల్చర్ అధికారి రమణ ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఆయిల్ ఫామ్ సాగుకు కషి చేస్తున్నారు. 8 ఎకరాల్లో ఆయిల్ ఫామ్‌తో పాటు ఇప్పటికే



రెండు ఎకరాల్లో పెరుగుతున్న మామిడి తోటలు గిరిజనుల ఎదుగుదలకు ఉపయోగపడాలన్నారు. వీటితో పాటు మిగిలిన ఖాళీ స్థలంలో ఆయా రకాల పండ్ల తోటలను పెంచడానికి ఐటీడీఏ ద్వారా మరిన్ని నిధులను కేటాయించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ తోటల సాగు పద్ధతులు గిరిజనులకు శిక్షణ కోసం ఉపయోగపడతాయన్నారు. ఈ సాగు విధానం గిరిజనులకు ఒక మోడల్ గా మారుతాయి అన్నారు. ఈ తోటలు డ్రిప్ ఇరిగేషన్ విధానంలో ఉంటాయన్నారు. గిరిజన రైతులు నిరంతరం ఈ పొలాల సాగులో ఉంటూ వారి జీవనోపాధికి, ఎదుగుదలకు ఈ పంటలు ఉపయోగించుకోవాలన్నారు. హార్టికల్చర్ అధికారి రమణను నిరంతరం వీటి పరిరక్షణలో ఉండాలని ఆదేశించారు.

టీఎన్జీఓస్-2023 డైరీని మంత్రి ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

తెలంగాణా నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం(టీఎన్జీవోస్) ములుగు జిల్లాశాఖ 2023 డైరీని గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్ లోని మంత్రి సత్యవతి రాథోడ్ క్యాంప్ కార్యాలయంలో టీఎన్జీవోస్ జిల్ల అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్‌సింగ్ అధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సత్యవతి రాథోడ్, విశిష్ట అతిథిలుగా టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ హాజరై సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ దేశంలోనే అతి తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీసుకురావడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి



కేటాయించిన స్థలంలో త్వరలోనే భూమి పూజ చేసుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మామిళ్ళ రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయకంటీ ప్రతాప్, ములుగు జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా కార్యదర్శి పోలు రాజు, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి,మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, సహా కార్యదర్శులు శ్రీవాణి, శ్రీధర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు రఘు, టిఎన్జీఓస్ మహిళా విభాగం కమిటీ సభ్యులు సరిత పాల్గొన్నారు.

కార్మికులకు అండగా టీబీజీకేఎస్ : మిర్యాల రాజిరెడ్డి

నవతెలంగాణ- కోల్ బెల్ట్

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) సింగరేణి కార్మికులకు అండగా ఉంటుందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో 49 శాతం వాటా కలిగిన కేంద్రం ప్రైవేటీకరణకు ఎలా పాల్పడుతుందని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ అన్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో 50శాతం బొగ్గు బ్లాకులు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని, వాటిని ఓపెన్ గా వేలం ద్వారా దక్కించుకోవాలని, కావా లనుకుంటే సింగరేణి కూడా పాల్గొనవచ్చని చెబుతూనే ఐదు బొగ్గు బ్లాక్‌లు కోయగూడెం, సత్తుపల్లి, పెనగడప, భూపాలపల్లి కేటికే-6, శ్రావణపల్లిలను వేలం ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదా అని ప్రశ్నించారు. క్రమక్రమంగా సింగరేణిలో ప్రైవేటీకరణను చొప్పిస్తూ సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారుస్తున్నారన్నారు. సింగరేణిని పూర్తిగా ప్రైవేటు పరం చేయాలనే కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నైపుణ్యం కలిగిన కార్మికులు, అపార అనుభవం సంస్థ ఆయన సింగరేణికి వేలంతో సంబంధం లేకుండా ఇతర రాష్ట్రాల మాదిరిగానే బొగ్గు బ్లాకులను అప్పగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిన సందర్భంగా సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను సందర్శించామని అన్నారు. అక్కడి



ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి తీసుకుంటే తమ భవిష్యత్ బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. అధికంగా బొగ్గు ఉత్పత్తి చేసే కోలిండియాలోని 8 బొగ్గు రంగ సంస్థల కంటే సింగరేణిలో మ్యాన్ పవర్ ఎక్కువ ఉన్నదని అన్నారు. అది ప్రతిపక్ష సంఘాలు గ్రహించాలని, ప్రతిపక్ష సంఘాలు చేసే విమర్శలు సద్విమర్శలైతే బాగుంటుందన్నారు. టీబీజీకేఎస్ కార్మికుల సంక్షేమానికే నిత్యం పాటుపడుతుందని అన్నారు. తొమ్మిదవ సారి 11వ వేజ్ బోర్డు చర్చలకు వెళ్తున్న జాతీయ సంఘాలను ఉద్దేశించి పలు వ్యాఖ్యలు చేశారు. 19శాతం మినిమం గ్యారంటీ బెనిఫిట్ ఇప్పించడం గతంలో ఎన్నడూ జరగలేదని కనీసం అలవెన్సులు ఇప్పించడంలోనైనా చొరవ తీసుకోవాలని, పాత డేట్ నుండి అమలయ్యేలా చూడాలని అన్నారు. తద్వారా కార్మికులకు ఆర్థికంగా న్యాయం చేయాలని, ఫ్రీ చేసిన అలవెన్స్ లను ఫ్రీజ్ నుండి తొలగించాలని కోరారు. సింగరేణి ట్రేడ్ యూనియన్ ఎన్నికలు దగ్గరలో ఉన్నందున కార్మికులే సరైన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ భూపాల పల్లి బ్రాంచ్ ఇన్చార్జి నాయకులు బడితల సమ్మయ్య, నాయకులు జక్కిరెడ్డి, రత్నం సమ్మిరెడ్డి, శంకర్ రెడ్డి, సంపత్, బాసనపల్లి కుమారస్వామి, దేవరకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ డ్రైనేజ్ పనులను పర్యవేక్షించాలి

• మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గండ్ర హరీష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణంలోని నేషనల్ హైవే డ్రైనేజీ పనులను మున్సిపల్ అధికారులు కూడా పర్యవేక్షించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 27వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని రోడ్డుకు ఇరు వైపులా నేషనల్ హైవే డ్రైనేజీ పనులు జరుగు తున్న క్రమంలో అనేక లింకు రోడ్ల డ్రైనేజీలు డ్యామేజ్‌లను మున్సిపల్ అధికారులు కూడా ఆ పనులను పర్యవేక్షించాలని కోరారు. నేషనల్ హైవే డ్రైనేజ్ పనులు జరుగుతున్న క్రమంలో కాలనీలోని



అనేక రోడ్లు రోడ్ల డ్రైనేజీలు డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉందని, వాటిని మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ చేసి మరమ్మతులు చేసే బాధ్యత చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డ్ అధ్యక్షులు కాంపల్లి శంకర్, బీఆర్ఎస్ నాయకులు కంచు రాజేందర్, పిల్లి కార్తీక్, రాజేష్ మల్లికార్జున్, బొల్లం శ్రీనివాస్, నరిగే సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల కోశాధికారిగా భాస్కర్

నవతెలంగాణ-పలిమెల



బీఎస్పీ పలిమెల మండల కోశాధికారిగా పలిమెల మండలం పంకెన గ్రామానికి చెందిన జాడి భాస్కర్‌ను నియమించారు. పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి కందుగుల రాజన్న ఆదే శాల మేరకు నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్ నియమించారు. బుధవారం భాస్కర్ విలేక ర్లతో మాట్లాడారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాన్ని తెలంగాణ రాష్ట్రంలో సాధించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. మంథని నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన మండల అధ్యక్షులు కలుగురి వెంకట్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ అనుబంధ సంఘాల

అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన కిసాన్ కాంగ్రెస్, బీసీ సెల్, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ లకు మండల అధ్యక్షులను నియమించినట్లు కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, పార్టీ మండల ఇన్‌చార్జి గుమ్మడి సోమయ్య తెలిపారు. బుధవారం మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాలతో మండలంలో పార్టీ అనుబంధ సంఘాలకు అధ్యక్షులు ముఖ్యకార్యకర్తల సమక్షంలో తీర్మానం చేసి నియమించినట్లు తెలిపారు. కిసాన్ సెల్ అధ్యక్షుడుగా మాజీ ఎంపీటీసీ చౌలం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడుగా చెరుపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన చాద మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా రాజుపేటకు చెందిన పల్లికొండ యాదగిరి, మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన టీపీ. హిదాయతుల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, నాయకులు గాదె శ్రావణ్ కుమార్, ఆకుతోట వెంకన్న, ఏంపల్లి సమ్మయ్య, మండల సర్వయ్య, ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, మండల మీడియా ఇంచార్జి కర్రీ నాగేంద్రబాబు, కుర్సం రమేష్, వెంగల బుచ్చిరెడ్డి, చింత సురేష్, అయ్యోరి యానయ్య, తూడి భగవాన్ రెడ్డి, మైప లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



'వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

నవతెలంగాణ -మహాముత్తారం

వీవోఏల ఉపాధిని దెబ్బతీసి మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ను రద్దుచేసి వివోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వీవోఏల సంఘం మండల అధ్యక్షులు జాడి వెంకటయ్య అన్నారు. బుధవారం మండల వీఓఏ సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ ఏపీఎం రామకృష్ణకు సమ్మె నోటీసు అందజేశారు. మహాముత్తారం మండల వివోఏ అధ్యక్షుడు జాడి వెంకటయ్య ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ,మండల పరిషత్ అభివద్ధి అధికారులకు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఐజేపిఈఓఏల ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. రూ.10లక్షల సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సెర్ప్ నుండి ఐడి కార్డులను ఇవ్వాలని, అర్హులైన వివోఏ లను సీసీలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చకినాల మల్లయ్య, తోట్ల రాజేష్, గోస్కుల సత్యం, మేడ మల్లేష్, మడావత్ రాజన్న, మీర్జా నజ్మా బేగం, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



శరపంజరం చిత్ర యూనిట్‌కు బీఆర్ఎస్ అభినందనలు

నవతెలంగాణ - ములుగు

మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకుని ములుగు మండలంలోని ఎర్రి గట్టమ్మ దగ్గరలో హరిత హెూటల్‌కు విచ్చేసిన శరపంజరం చిత్ర యూనిట్‌కు బీఆర్ఎస్ ములుగు, మంగపేట మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, కుడుముల లక్ష్మీ నారాయణ బుధవారం స్వాగతం పలికి చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అలాగే తెలంగాణ యాస భాషను చరిత్ర రూపంలో ప్రజల ముందుకు తీసుకువస్తున్న ప్రతి తెలంగాణ బిడ్డకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. వనదేవతల ఆశీస్సులతో చిత్రం అఖండ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు యువజన విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి కోకిల మహేష్, యువజన విభాగం ములుగు మండల అధ్యక్షులు బైకానీ సాగర్, మంగపేట మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మండల నాయకులు చిట్టిమాల్ల సమ్మయ్య,చల్లగురుగుల తిరుపతి, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

• జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి

• గ్రంధాలయ చైర్మన్ గోవింద నాయక్

నవతెలంగాణ -తాడ్వాయి

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కాటాపూర్ లో దిడ్డి రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాడ్వాయి, మంగపేట రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చుని కంప్యూటర్ ఉద్యోగం చేసేవారు తప్పనిసరిగా ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. నిరుద్యోగులకు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ కావడానికి అన్ని వసతులతో త్వరలోనే కాటాపూర్‌లో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, నాయకులు కొండూరు నరేశ్, ఆలేటి ఇంద్రారెడ్డి, యాలం విక్రమ్, కొర్నెబెల్లి శేషగిరి, సయ్యద్ హుస్సేన్(వహీద్), మేనేజ్మెంట్ యూత్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



మిర్చీ కూలీల కోసం ఉచిత హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంత మిర్చీ తోటలలో కూలీకి వెళ్లిన వారి కోసం బుధవారం వైద్యురాలు యమున ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎండత తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలు ఉదయం 7 గంటలకే పనులకు వెళ్లి 12 గంటలకే వస్తుండడంతో వారు ఎండలకు వడదెబ్బలకు గురి కాకుండా గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాలైన కొత్త మల్లూరు, చుంచుపల్లి, వాడగూడెం, పాలాయిగూడెం మిర్చి తోటలలో హెల్త్ క్యాంపు నిర్వహించి కూలీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసినట్లు వైద్యురాలు యమున తెలిపారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పీహెచ్ఎన్ శైలజ, హెచ్‌వీ ముత్తమ్మ, ఆశ సుజాత, తదితరులు పాల్గొన్నారు.



అడ్వాలపల్లి జీపీ రికార్డులను డీఎల్పీఓ తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో గ్రామపంచాయితి రికార్డులను బుధవారం భూపాలపల్లి జిల్లా డిఎల్పీఓ సుధీర్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన పల్లెప్రగతి ,ప్రకతి వనంతోపాటు పలు అభివృద్ధి పనులపై రికార్డులను తనిఖీ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసినట్టుగా తెలిసింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ఎంపీడీవో పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను, కూలీల హాజరును ఎంపీడీవో రవీంద్రనాథ్ బుధవారం పరిశీలించారు. సుమారుగా 300 మంది హాజరైన కూలీలతో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ జాబ్ కార్డ్ కలిగిన కూలీలందరూ విరివిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలని సూచించారు. ప్రస్తుతం కూలీ రేటు రూ.257 నుండి రూ.272 పెరిగినందున కొలతల ప్రకారం పని చేయాలని అన్నారు. కొలతలు లేకుండా హాజరైనచో వారికి కూలీ గిట్టుబాటు కాదని సూచించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలందరూ ఉదయం ఆరు గంటలకే పని ప్రదేశానికి వచ్చి కొలతల ప్రకారం పని చేసుకోవాలని సూచించారు. వారి వెంట ఈజీఎస్ ఏపీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మంజూరు నవాజుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ మంచినీళ్ల వనిత, మెట్లు తదితరులు ఉన్నారు



మోడేడు జీపీని ఎంపీడీవో సందర్శన

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలంలోని మోడేడు గ్రామపంచాయతీని ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి బుధవారం సందర్శించారు. నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి కలుపు లేకుండా చూసుకోవాలని వాచర్‌కు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల్ ఆఫీస్ సిబ్బంది సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నేడు(గురువారం) జరగనుంది. పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్, బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షణిరాకేష్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయనున్నారని విగ్రహావిష్కరణ కమిటీ



బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు





వరంగల్ నిరుద్యోగ మిలియన్ మార్చ్‌కి తరలిరండి

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని లాదెళ్లలో బిజెపి మండల సమీక్ష సమావేశం మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ టిఎస్‌పిఎస్ ప్రశ్నాపత్రాల లీకేజీ పై నిరసనగా ఏప్రిల్ 15న జరగబోయే వరంగల్ నిరుద్యోగ మిలియన్ మార్చ్ కి అధిక సంఖ్యలో నిరుద్యోగులు నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజెపి ఇన్చార్జ్ పెసరు విజయ చందర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి, గం కిడి బుచ్చిరెడ్డి ,మాదారపు రతన్ ,మండల ప్రధాన కార్యదర్శి రాజకుమార్ ,గన్ను సతీష్ ,సుర చందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

నవతెలంగాణ-సంగెం

కార్యకర్తలందరికీ భీమా కల్పించి వారి కుటుంబాల్లో బీఆర్ఎస్ పార్టీ భరోసా నింపిందని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన గిర్క సంపత్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలు జారి సదుకాల్వలో పడి తలకు బలమైన గాయమై మృతి చెందారు.వారికి టిఆర్ఎస్ పార్టీ తరఫున ఇన్సూరెన్స్ చేయించడం వల్ల కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లి సర్పంచ్ గోనె మల్లారెడ్డి,మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి బస్తాలపై పరిమితి విధించడం సరికాదు

జిల్లా కలెక్టర్‌కు రైతు సంఘాల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో మిర్చి బస్తాలపై పరిమితి విధించడం సరికాదని రైతు సంఘాల నాయకులు అన్నారు. ఈమేరకు బుధవారం రైతు సంఘాల నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మిర్చి పంటను అమ్ముకోవడానికి మార్కెట్ వస్తే మిర్చి బస్తాల బరువుపై పరిమితి విధించడాన్ని రైతు సంఘాల పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రైతు పండించిన పంటకు రక్షణ కల్పించి, గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలను మార్కెట్లోకి తీసుకురావడానికి ఎలాంటి పద్ధతి అనుసరించాలో, క్వాలిటీ ఏవిధంగా ఉండాలో తగిన విధంగా వారికి అవగాహన కల్పించాలి తప్ప పంటలో కోత విధించి సరి చేయాలని చూడడం రైతులను దోచుకోవడమేనన్నారు. కార్యక్రమంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వీరగోని శంకరయ్య, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సుధమల్ల భాస్కర్, ఏఐకేఎస్ఎస్ అధ్యక్షుడు వల్లందాస్ కుమార్, వివిధ రైతు సంఘాల జిల్లా బాధ్యులు ఎన్ రెడ్డి హంసా రెడ్డి, ఓదెల రాజన్న, కొరబోయిన కుమార స్వామి, నర్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అందరిలో సహాయ దృక్పథం ఉండాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలని మానవ దక్పథం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని కేశపాక జ్యోతి అన్నారు. గురువారం మండల పరిధిలో ఇటీవల అనారోగ్యంతో జంగిలి రాణి మరణించిన విషయం తెలుసుకున్న కేశపక జ్యోతి ఆధ్వర్యంలో తోటి మహిళల సహకారంతో మతురాలి కుటుంబానికి తమ వంతు సహాయం చేయాలని 25కిలోల బియ్యాన్ని అందించారు. ఆమె వెంట కందిక విజయ, కందిక సుశీల, కేశపక లలిత, కందిక శిల్ప, కందిక తేజ, ఆరూరి స్వరూప, సాధు సజన, హన్సిక తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి అధికారంలో కొనసాగే హక్కులేదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మోడీ హటావో . దేశ్ కో బచావో అంటూ, జన్ ధన్ ఖాతాల్లో 15 లక్షలు ఏమాయే అని అధికారంలో కొనసాగే హక్కు బిజెపికి లేదు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నేరాల అదుపులో కీలకపాత్ర వహించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మహిళలు, చిన్నారులపై నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చుని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని సీటీ మహిళా డీగ్రీ కాలేజీలో 250 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎహెచ్‌టియు ఎస్ఐ ఫసియుద్దీన్, కాలేజీ సెక్రటరీ పులి శ్రీనివాస్, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్ లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లేశం, షీటీమ్‌హెడ్ కానిస్టేబుల్ బిచ్యనాయక్, కానిస్టేబుల్ వంశీకష్ణ, భరోసా టీమ్ రజిత, సాగరిక, కాలేజీ లెక్చరర్స్ నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దేశంలోని నిరుపేదలందరికీ రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా అందజేస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని చేనేత సొసైటీని ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఆమె సందర్శించి కార్మికులతో మాట్లాడారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి పూర్ణచారి, గాజుల సంపత్, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షులు గడ్డం రమేష్, నాయకులు నాగరాజు, రామకష్ణ, రాకేష్ రెడ్డి, దేవరాజ్, నవీన్, సుమన్, చంద్రమౌళి, రాజశేఖర్ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలి : డీఈ

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ కూడలి వరకు చేపడుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని మిషన్ భగీరథ డిఈ చంద్రునాయక్ సిబ్బందిని ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం దళిత కాలనీలో జిపి నిధులతో చేపడుతున్న పైప్లైన్ పనులను డి ఇ సందర్శించి పరిశీ లించారు. త్వరగా పనులు పూర్తి చేసి కాలనీవాసులకు త్రాగునీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, బత్తిని రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఆధార్ సెంటర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల ప్రజలకు అందుబాటులో చెన్నారావుపేట నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవనంలో ఆధార్ సెంటర్ ను నిర్వహించబడుతుందని నిర్వాహకులు పెరుగు కష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలుపుతూ,ఆధార్ సెంటర్ ద్వారా కొత్త ఆధార్ కార్డులు దింపబడునని, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలకు కొత్త ఫోటోలతో అప్డేట్ చేసుకోవచ్చన్నారు. ఆధార్ కార్డులో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సరియైన ప్రూఫ్‌తోటి మార్పులు చేర్పులు చేయబడునని. పుట్టిన తేదీలో తప్పులు, అడ్రస్ లో ఉన్న తప్పులను సరి అయిన ప్రూఫ్ తో సరి చేయబడును అన్నారు. ఆధార్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయబడును. డాక్యుమెంట్ అప్ డెట్ సర్వీసు చేయబడును. ఆధార్ కు సంబంధించిన అన్ని రకాల సర్వీసులు చేయబడునని ఈ అవకాశాన్ని మండల లోని ఆయా గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనీ మండల ప్రజలను కోరారు.

5న మినీ జాబ్ మేళా : ఎం.మల్లయ్య

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 15న ములుగు రోడ్‌లోని ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ ఆవరణలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. హైదరాబాదులోని జెఎస్ఆర్ గ్రూప్ సన్ సిటీ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 50 మార్కెటింగ్ మేనేజర్స్, అపోలో ఫార్మసీలో 50 అసిస్టెంట్‌ఫార్మసిస్టులు, ఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి, హనుమకొండలోని ఆదర్శ మారుతి సుజుకి షోరూంలో 8 కాల్ టెలీకాలర్స్, లైసెన్స్ కలిగిన డ్రైవర్స్,ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాల ఎంపికకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. 18 నుంచి 45 ఏళ్ల నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి ,ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, జే ఎస్ ఆర్ కంపెనీలో ప్లాట్ బుక్ కు 50వేలు, అపోలో ఫార్మసీలో రూ.10600లు నుంచి రూ.18 వేలు, ఇన్సెంటివ్స్, ఆదర్శలో రూ.8వేల-రూ.10వేలు, ఇన్సెంటివ్స్ ,సాలరీ వుంటాయన్నారు.

ఓటరు జాబితాలోని వివరాలను సరిచూడాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-సుబేదారి

ఓటరుజాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరా మరో సారి సరిచూసి, పరిశీలించి ధవీకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవి కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ జాబితా, పి.ఎస్.ఈ ఎంట్రీ ధవీకరణ, ఓటర్ ఎపిక్‌కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలకమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల ఫోటో సిమిలర్ ఎంట్రీ పరిశీలన చేసి డబుల్ ఎంట్రీ, డుప్లికేట్ లను తొలగించామని, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలు అధికంగా ఉన్నందున మరోసారి పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారి ఓట్లు, మరణించిన వారిఓట్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించామని, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం మన వద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, ప్రైవేట్ వ్యక్తులను బూత్ స్థాయి అధికారులు గా నియమించవద్దని, ఎక్కడైనా అలాఉంటే 7 రోజులలో తొలగించి ప్రభుత్వ సిబ్బంది నియమించాలని ఆయన సూచించారు. ఓటర్ జాబిత కు సంబంధించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో సమాధానం అందించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ఓటర్ ఐడి కార్డులలో పుట్టిన రోజు తేదీలు ఒకే విదంగా ఉన్నాయని వాటి వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలని ఆయన పేర్కొన్నారు. వీడియో సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేసి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీలను ఆర్డీవోలు, తహసిల్దార్ లు ప్రత్యేకంగా పరిశీలించాలని, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేర డాక్యుమెంట్లు సంతకాలు ఉన్నాయో లేవో తనిఖీ చేయాలని కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులను, తహసిల్దారులకు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, డీ ఆర్ వో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాము, హనుమకొండ తహశీల్దార్ రాజకుమార్,ఎలక్షన్ సెక్షన్ సుపెరిండెంట్ జ్యోతి వరలక్ష్మి,సమ్మక్క,అవినాష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

అంబరాన్నంటిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - రాయపర్తి





పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలో, కిష్టాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం అంబరాన్నంటింది. గురువారం ఏర్పాటు చేసిన సభలకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. మంత్రి ఎర్రబెల్లితో కలిసి ఒక్కొక్కరిగా ఫోటోలు దిగారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటికి మంచినీళ్లు, రైతుబంధు, దళిత బంధు, కల్యాణలక్ష్మి, 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కషి చేస్తున్న ముఖ్యమంత్రిపై ప్రజల ఆశీర్వాదం ఉండాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని రాష్ట్రంలో గందరగోళం సష్టించాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నది అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉన్నది అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని పటిష్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మహిళాసాధికారత పరిఢవిల్లుతుంది అని పేర్కొన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా తెలంగాణలోని గ్రామాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని విధాల ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు.

తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, సాధించిన విజయాలు ఎన్నో కళ్లముందు సాక్షాత్కరిస్తున్నాయి అని వ్యాఖ్యానించారు. ప్రతీ విషయంలో తెలంగాణ రాష్ట్రం అవతరించే నాటికి, నేటి స్థితిగతులకు అసలు పోలికే లేదన్నది జగమెరిగిన సత్యమని స్పష్టంచేశారు. ఆర్థికవృద్ధిలో, తలసరి ఆదాయం పెరుగుదలలో, విద్యుత్తు సరఫరాలో, తాగునీరు సాగునీటి సదుపాయంలో, ప్రజా సంక్షేమంలో, పారిశ్రామిక ఐటి రంగాల ప్రగతిలో ఇలా అనేక రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్‌రావు, ఎండి నాయిమ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, బిసి సెల్ మండల అధ్యక్షుడు కాశీ, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు రాంచందర్, ఎంపీటీసీ బిల్లా రాధిక సుభాష్ రెడ్డి, సర్పంచులు కిషన్, సుమతి యాదవ రెడ్డి, యాదమ్మ, కుమారస్వామి, సమ్మక్క భాస్కర్, సజ్జన్, ఉప్పలమ్మ, ఎంపీటీసీలు వెంకన్న, క్రాంతి, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

గుండ్ల సింగారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీలో ఎస్సారెస్పీ ఎమర్జెన్సీ కాల్వపై నిర్మాణాలను బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి తొలగించారు. నగరంలోని అక్రమ నిర్మాణాల మీదరోజు వందలాది ఫిర్యాదులు వస్తున్నప్పటికి స్పందించని అధికారులు నిరుపేదలు నిర్మించుకున్న కట్టడాలను తొలగించడం అన్యాయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గెల తిరుపతి తెలిపారు. చాలామంది రాజకీయ పలుకుబడి ఉన్నవారు రోడ్లను, నాలాలను, కుంటలు, చెరువుల స్థలాలను ఆక్రమించుకొని కట్టడాలు చేస్తున్నప్పటికి ఏనాడు వారి జోలికి పోనీ అధికారులు, నిరుపేదలు నివాసంకోసం ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను అధికారులు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం హేయమైన చర్య అన్నారు. పేదలపై అధికారుల ప్రతాపం సరికాదన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు ఇవ్వకపోవడం, నీడ కోసం ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను తొలగించడం సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-సంగెం

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి అన్నారు.గ్రేటర్ వరంగల్, సంగెం, గీసుగొండ మండలాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు రూ.7,86,000 రూపాయల విలువ చేసే సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను హనుమకొండలోని ఆయన నివాసంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోడూరి రజిత రమేష్, మామిడాల సుదర్శన్, కార్పొరేటర్లు సుంకరి మనిషా శివ,గద్దె బాబు, కోఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ, మండలాల ప్రజాప్రతినిధులు, మండలాల కార్యకర్తలు, పాల్గొన్నారు.

చావడానికైనా సిద్ధం...భూములు మాత్రం ఇవ్వం



కన్నతల్లి లాంటి భూమినిచ్చి కష్టాల పాలు కావాలా?

ఎకరాకు రూ.1.50 కోట్లు మార్కెట్ ధర ఉంది

గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూమి కోల్పోతున్నరైతుల ఆవేదన

వతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలోని రైతు భవనంలో బుధవారం గ్రీన్‌ఫీల్డ్ రహదారి కొరకు భూసేకరణ అవార్డు విచారణ కార్యక్రమం ఆర్డీఓ మహేందర్‌జీ ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని చింతలపల్లి,సంగెం గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని భూమి కోల్పోతున్న రైతుల అభిప్రాయ సేకరణ నిమిత్తం ఏర్పాటుచేశారు. రైతులు గ్రీన్‌ఫీల్డ్ రహదారికి ప్రాణాలు పోయినా తమ వ్యవసాయ భూమిని ఇవ్వమని వాగ్దానం చేశారు. కన్నతల్లి లాంటి సారవంతమైన భూములను ఇచ్చి మేము అడుక్కతినాల్నా? అని రైతులు ఆవేదనకు లోనయ్యారు. ఎకరాకు రూ.1.50 కోట్లు ధర పలుకుతున్న విలువైన భూములను మేము ఇచ్చేది లేదని తెగేసి చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేందర్ జి మాట్లాడుతూ ఇది కేంద్ర రహదారుల శాఖకు సంబంధించిందని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఈ రహదారిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. గతంలో 200 ఫీట్లు వెడల్పుతో రోడ్డు ర్మించాలని చూసినప్పటికీ స్థానికఎమ్మెల్యే, ఎంపీల చొరవతో 148ఫీట్లకు కుదించారని అన్నారు. రైతుల ఆవేదనను పై అధికారులకు పంపించడానికి మేము ఇక్కడికి వచ్చామని,మేము మీకు వ్యతిరేకం కాదని ఆవేదనతో ఉన్నరైతులతో అన్నారు. చింతలపల్లిలో 44ఎకరాలు ఒక్కొక్క ఎకరాకు 19లక్షల8 వేలు, సంగెంలో 22 ఎకరాలు ఒక్కొక్క ఎకరాకు 24 లక్షల పరిహారంగా ఇవ్వడానికి నిర్ణయించారని చెప్పారు. చింతలపల్లి సర్పంచ్ ఇండ్లరవికుమార్ మాట్లాడుతూ భూమికి బదులు భూమిఇవ్వాలి లేకుంటే కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.

ఎంపీపీ కందగట్ల కళావతి మాట్లాడుతూ రోడ్డు నిర్మా ణంలో పంటచేలకు నీరు అందించే పెద్ద నీటి బావు లు కూల్చడం వల్ల ఆ రైతుల పరిస్థితి ఏమిటని ప్ర శ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి,తహసిల్దార్ రాజేశ్వరరావు,స్థానిక సర్పంచ్ బాబు, చింతలపల్లి సర్పంచ్ ఇండ్ల రవికుమార్, ఎంపీటీసీ బొమ్మ పావని యుగేందర్, రెవిన్యూ సిబ్బంది, సంగెం, చింతలపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

చావు కైనా సిద్ధం కానీ భూమి ఇవ్వను : బొమ్మ శ్రీనివాస్, చింతలపల్లి రైతు

నాకుఇద్దరు కూతుళ్ళు, మా అయ్య అవ్వ సంపాదించిన భూమిని నేను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వ ను ఒకవేళ బలవంతంగా గుంజుకుంటే నేను చావు కైనా భయపడను.రెండు కోట్లు విలువ చేసే భూమిని 20 లక్షలకు ఇస్తే,నేను నా పిల్లలు రోడ్డున పడతాము. ఆదాని అంబానీ మెప్పుకోసమే ఈ రహదారి-రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి. ఈ సమావేశానికి నేషనల్ హైవే అధికారులు ఎందుకు రాలేదు? భూములు సర్వే చేసినప్పుడు రైతులెవ్వరికీ సమాచారం లేదు? ఆదాని, అంబానీ వ్యాపారం కోసమే గ్రీన్‌ఫీల్డ్ హైవేఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. మా విలువైన భూములకు ఎకరాకు కోటి 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీపీపై అనుచిత వ్యాఖ్యలు తగవు : రాజనాల

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజల అభిమానాన్ని చూరగొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పై బిజెపి అధ్యక్షులు బండిసంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బేసరత్తుగా వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. బుధవారం పాతబీట్ బజార్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూబండిసంజయ్ బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడి హోదాలో ఉండి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం లేకుండా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. బండి సంజయ్ చేసిన అనుచిత వ్యా ఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోని బేసిరతుగా క్షమాపణ చెప్పాలనీ ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల లక్ష్మణ్, నాగవెల్లి ప్రవీణ్, పులిసేరి నరేందర్, పసునూరి విజయ్, బండ్ల సురేందర్, నీలారపు రజ్జీ, హమ్మీద్ మొహమ్మద్, అఖి, తో పాటు సామాజికవేత్త తదితరులు పాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-వరంగల్

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎస్ సీపీఎస్ఈయు ఫోరం కన్వీనర్ హరికుమార్ దొడ్డపాటి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 న కాంస్టిట్యూ షనల్ మార్చ్ ని వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, పాత పెన్షన్ ప్రతి ఉద్యోగికి రాజ్యాంగం కల్పించిన హక్కని ఓపిఎస్ సాధనకోసం ప్రతి సీపీఎస్ ఉద్యోగి ఇట్టి ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, ఓపిఎస్.సాధనకు ఇతర సంఘాలలో ఉన్న సీపీఎస్ తో పాటు అన్ని సంఘాల మద్దతు కోరడం జరుగుతుందని, కాంస్టిట్యూషనల్ మార్చ్ ని 16 న ఎంజిఎం జంక్షన్ నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభమై హన్మకొండ ఏకశిల పార్క్ వరకు బైక్ ర్యాలీగా చేరుకొని, అక్కడి నుండి ఉదయం 8:30 లకు పాదయాత్రగా వరంగల్ కలెక్టరేట్ వరకు వెళ్లి వినతి పత్రం అందజేసి తదుపరి పాదయాత్ర గా హన్మకొండ కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని, ఈ ర్యాలీలో ఉద్యోగ, ఉపాధ్యాయ,మున్సిపల్ తో పాటు అన్ని సంఘాలను ఆహ్వానించడం జరిగిందని, పెద్ద ఎత్తున సీపీఎస్ ఉద్యోగులు వీలైతే తెల్ల చొక్కా ధరించి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందుల జీవన్, జనరల్ సెక్రెటరీ కొండ శ్రీనివాస్, షేక్ అఫ్జల్, మునిసిపల్ జాక్ అధ్యక్షులు గౌరి శంకర్, ధర్మరాజు, బొట్ల రమేష్, బాకం సంతోష్ ,రావుల ఆనంద్ ,చార్లెస్, తతితరులు పాల్గొన్నారు.

'తపాల శాఖ' పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా మహిళా అభ్యున్నతికి కోసం రూపొందించిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్లను మహిళలు వినియోగించుకోవాలని ఏఎస్‌పి ఎం. రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో బుధవారం పోస్టల్ సిబ్బందికి, గ్రామస్తులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా మహిళలపై రూపొందించిన ఈ పథకంలో చేరడానికి కనీస డిపాజిట్ వెయ్యి రూపాయలు, గరిష్టంగా రెండు లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చని సూచించారు. రెండేళ్ల కాల వ్యవధికి, 7.5 శాతం వడ్డీ లభిస్తుందన్నారు ఈ సదస్సులో పోస్టల్ ఇన్స్పెక్టర్లు రామ్మూర్తి, అశోక్ కుమార్, హరికష్ణ, విజయ్, ఎస్ పి ఎం వినయ్ కుమార్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ సమక్షంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కార్యదర్శులు అంతా కేక్ కట్ చేసి ఎంపీడీవో ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 సం లు ప్రొఫెషన్ పీరియడును విజయవంతంగా పూర్తి చేసిన జూనియర్ కార్యదర్శులు అందరిని రెగ్యులరైజ్ చేసి మా సర్వీసును గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం నేటి విద్యార్థులకు ఆదర్శం

నవతెలంగాణ-నెక్కొండ



మండల హైస్కూల్ విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని తన జీవిత చరిత్రపై ఉపన్యాసపోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులుఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాస పోటీలో గెలుపొందిన భట్టు నిఖిల్ మొదటి బహుమతి. బి అంజలి ద్వితీయ బహుమతి. సందీప్ తృతీయబహుమతి గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఇక్బాల్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, పరశురాములు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాలయాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు మాదారపు మాణిక్యం. జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, దళిత విద్యావంతులు మనుబోతుల మల్లయ్య, ఈదునూరి చిన్న రమేష్, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గైర్హాజరు పిల్లలపై ప్రత్యేక దృష్టి





నవతెలంగాణ-కాజీపేట

పాఠశాలకు గైర్హాజరవుతున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించింది సరైన విద్యా వికాసం అందించేందుకు విద్యాశాఖ కృషి చేస్తుందని కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బి.రాధాదేవి అన్నారు, కోమటిపల్లి ఆవాసగ్రామం నిరుప్ నగర్ తండాకు చెందిన కొంతమందిపిల్లలు గత కొన్నిరోజుల నుండి పాఠశాలకు గైర్హాజరవుతున్నారని తెలుసుకొని బుధవారం జిల్లా బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ కే శిరీష, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సోషల్ వర్కర్ జీ సునీత, చైల్డ్ లైన్ టీమ్ మెంబర్ బి జ్ఞానేశ్వరిలు సంయుక్తంగా కలసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బుధవారం ముగ్గురు పిల్లలను స్థానిక జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హై స్కూల్ అప్పగించారు. అనంతరం పిల్లల గైర్హాజర్ పై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఎక్కువ శాతం పిల్లలు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని, సంబంధించిన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామినాథ్, శోభారాణి, పుష్పలత, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ సుదర్శన్, అంగన్వాడి టీచర్ రశీదా బేగం,ఆశావర్కర్ సునీత పాల్గొన్నారు.

నేడు రైతులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి

గత సంవత్సరం జనవరిలో నర్సంపేట నియోజకవర్గంలో అకాల వడగళ్ల వర్షాలు పడి పంటలు నష్టపోయిన రైతులకు నేడు (గురువారం) నల్లబెల్లి రైతు వేదికలలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా పంట నష్టపరిహార చెక్కులఅందివ్వడం జరుగుతుందని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ తెలిపారు. నల్లబెల్లి క్లస్టర్ లోని గ్రామాల రైతులకు 63 లక్షల 52290 రూపాయలు, రాంపూర్ మేడపల్లి క్లస్టర్లో 21 లక్ష 72000 రూపాయలు, గోవిందరావుపేట క్లస్టర్లో 22 లక్షల16700రూపాయలు, అర్షణపల్లి క్లస్టర్లో 26 లక్షల 51400 రూపాయలు, నారక్కపేట క్లస్టరు లో 26 లక్షల 90000 రూపాయలు మొత్తంగా నల్లబెల్లి మండలంలో ఒక్క కోటి 43 లక్షల 830 రూపాయలు రైతులకు అంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, క్లస్టర్ బాధ్యులు గందె శ్రీనివాస్ గుప్తా, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, సుభాష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల గోడపత్రికలు ఆవిష్కరణ



నవతెలంగాణ-బయ్యారం
తిరుపతిలో జరుగు 7వ ఇఫ్టూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని బాలాజీపేటలో ఐఎఫ్టియూ జాతీయ మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియూ జిల్లా సహాయ కార్యదర్శి రాసమల్ల ఉప్పలయ్య, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు కుసిని వెంకన్న, ఈడ బోయిన అశోక్, ఏర్పి వెంకటేష్, దబ్బ రమేష్, గుడిబోయిన వాసు, బైగల్ల వెంకన్న, సిర్ర నరేష్, పసునూటి మురళి తదితరులు పాల్గొన్నారు.

రజక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ల ఆశయ్య



నవతెలంగాణ-బచ్చన్నపేట
రజక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ళ ఆశయ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని కొడవటూరు గ్రామంలో సర్పంచ్ గంగం సతీష్ రెడ్డితో కలసి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర 3వ మహాసభల కరపత్రాన్ని కరపత్రం ఆవిష్కరణ చేసిన అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏదునూరు మదర్, జిల్లా కమిటీ సభ్యులు మినలపురం ఎల్లయ్య గ్రామ అధ్యక్షులు మినలపురం కనకయ్య, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సిద్ధయ్య, పోచయ్య, మల్లయ్య, అశోక్, మనోహర్, శ్రీధర్, రాజు, పూలమ్మ, పోచమ్మ, లచ్చమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండలంలోని కూనూరు, తిమ్మంపేట, సాగరం, గ్రామాలలో అఖిలభారత కిసాన్ సభ ఏఐకెఎస్ 88వ వార్షికోత్సవం సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరనైనది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతులకు కూడా రైతు బంధు రైతు బీమాలు కల్పించాలని, రైతులమోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని మానుకోవాలని, స్వామినాథం సిఫార్సులు అమలు చేయాలని, రైతులకు కనీసం పద్ధతి ధర కల్పించాలని, 50 సంవత్సరాల పైబడిన రైతులకు ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, రైతులు పండించిన పంటలను తక్షణమే ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని, రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణాలు రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సమ్మయ్య, బుల్లె దూడయ్య, అజయ్, పిన్నింటి మల్లయ్య, నీరెడ్డి కొమురయ్య, ఎర్ర రవి, అంజన్న, బుల్లె జై, కుక్కల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం
గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కిష్టగూడెం గ్రామంలో ఇటీవల తెలంగాణ స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్య సిఫారసు మేరకు మంజూరు చేసిన 45 లక్షల సీసీ రోడ్డు పనులకు కిష్టగూడెం సర్పంచ్ భవాని రాంబాబు ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్, కిష్టగూడెం గ్రామ ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు అరుణ, జ్యోతి, కన్నెబోయిన రామచందర్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం
మండలంలోని చీటూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్నటువంటి డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్య ఆదేశానుసారం 20వేల రూపాయల విరాళం తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిట్ల ఉపేందర్ రెడ్డి బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్, ఎర్ర సోమలక్ష్మి కుమార్, ఉప సర్పంచ్ బార్ల గణేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఐల రమేష్, రైతు కోఆర్డినేటర్ ఎర్ర ఎల్లయ్య, ఉప్పల మధు, గడ్డం కరుణాకర్, వాతాల పరశురాములు, బర్ల యాదయ్య, నకీర్త ఎల్లయ్య పాల్గొన్నారు.

ర్యాలీ జయప్రదం చేయండి : కౌసల్య



నవతెలంగాణ-బయ్యారం
సీపీఎస్ రద్దు కై ఏప్రిల్ 16వ తారీఖున జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని టిఎస్ సీపీఎస్ ఈయు మహిళా విభాగం నుండి భానోత్ కౌసల్య కోరారు. బుధవారం మండలంలో జరిగిన సన్నాహక సమావేశంలో మహిళా విభాగం నుండి బానోత్ కౌసల్య మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుకై జరిగే పోరాట కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అదే విధంగా ఏప్రిల్ 16న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే కాన్సిట్యూషనల్ మార్చ్ ర్యాలీలో మండలం నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భానోత్ రవీందర్ నాయక్, శ్రీకాంత్, గంగావత్ శ్రీను, దస్తగిరి, ఇస్లావత్ శ్రీను, సుధాకర్, అంగోత్ రవీందర్, మోహన్, పద్మ, అరుణ విజయ తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలి



నవతెలంగాణ-దంతాలపల్లి
18 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్, సొసైటీ సభ్యత్వం తీసుకోవాలని. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ బుధవారం అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ ముదిరాజ్ బిడ్డకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంను చేపట్టుటకు ప్రధాన భూమిక పోషించిన మహనీయులు శాసనమండలి ఉప సభాపతి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ కృషితో సభ్యత్వాలు పొందాలని ప్రభుత్వంతో చెప్పి జీవో తీసుకురావడంలో ఎంతో కృషి చేసిన వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభ్యత్వం ప్రభుత్వ పరంగా ఎలాంటి లబ్ధి పొందాలన్నా తప్పనిసరి అవసరం, సభ్యత్వం వలన జీవిత బీమా సౌకర్యం కూడా కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాక ధర్మయ్య, పోలు దాసు యాకయ్య, బత్తుని భరత్, అశోక్, వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దేవరుప్పుల
చిన్ననాటి మిత్రుడు అకాల మరణం చెందడంతో తోటి మిత్రులు తోచిన ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన దేవరుప్పుల మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన అంబాల సమ్మయ్య (28)ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయనతో పాటు చదువుకున్న 2010-11 పదవ తరగతి చిన్ననాటి మిత్రులు ఆయన కుటుంబానికి ఆసరగా నిలవాలని అనుకున్నారు. వెంటనే వాట్సాప్ గ్రూప్ ద్వారా అందరూ విషయాన్ని పంచుకొని తలో కొన్ని రూపాయలను జమ చేసి మొత్తం 42,500 రూపాయల నగదును బుధవారం సమ్మయ్య దశదిన కర్మ ఉండగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేసి స్నేహితుని కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి తమ స్నేహాన్ని చాటి చెప్పిన వీరందరిని గ్రామస్థులు అభినందిస్తున్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో తోటకూరి మహేష్, లొడంగి రాజు, లొడంగి నరేష్, బబ్బూరి భూపాల్, జోగు మధు, కడియం నరేష్, కొంపెల్లి శ్రీకాంత్, రెడ్డిరాజుల యాకస్వామి, చింత సురేష్, వడ్డే మధు, చింతల ప్రశాంత్, తీగల శేఖర్, శివరాత్రి శేఖర్, లొడంగి ఐలయ్య, షేక్ హుస్సేన్, లొడంగి నరేష్, వల్లాల సంపత్, జోగు నరేష్, జోగు సంతోష్, షేక్ పోలేర్, జోగు మధు, జోగు శ్రీకాంత్, బస్వ శ్రీను, బండారి శేఖర్, తోటకూరి సంతోష్ ఉన్నారు.



వివోఏల సమస్యలు పరిష్కరించేనా..?



నవతెలంగాణ-నెల్లికుదురు
మండల కేంద్రంలో ఉన్న మహిళలకు సంబంధించిన మయూరి మండల సమైక్య కార్యాలయంలో 46 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. వీటికి వివోఏలు 46 మంది ఉన్నారు. కానీ మండలంలోని గ్రామాలలో ఉన్నటువంటి 46 గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో 1147 ఎస్‌హెచ్ గ్రూపులు ఉన్నాయని వీటిని నడిపించేది బాధ్యత వివోఏలదే. వీరు ఒక్కొక్క ఎస్‌హెచ్ గ్రూపులో 10 నుండి 12 మంది ఉంటారు. వీరికి ఆ గ్రూపుకు సంబంధించిన సభ్యులందరికీ వివోఏలు లోన్ ఇప్పించడం ఇప్పించిన వాటిని రికవరీ చేయించడం వీటితోపాటు సభ్యులకు శ్రీనిధి లోన్లు ఇప్పించడం మరలా వీటిని నెలల వారీగా వసూలు చేసి కట్టడంతోపాటు ఒక్కొక్క గ్రామంలో ఒకటి నుండి మూడు నాలుగు గ్రామైక్య సంఘాలు ఉంటాయని, ఈ సంఘాలకు సంబంధించిన ఒక్కొక్క సంఘం పరిధిలో 25 నుండి 35 వరకు గ్రూపులు ఉంటాయని అన్ని కలిపి ఒక గ్రామైక్య గ్రూపుగా ఏర్పడి మీరు బాధ్యత గ్రామైక్య సంఘాల సమక్షంలో నెల నెల వారీగా రికార్డులు రాయడం పొదుపు లెక్కలు చేయడం అప్పు లెక్కలు చేయడం ఇలా ఒక్కొక్క గ్రూపుకు సంబంధించిన తీర్మానాలు చేసుకోవడం ఇవన్నీ గ్రామస్థాయిలో సీఏలు అయినటువంటి వివోఏ లు చూసుకుంటారు. వీరికి ఒక్కొక్క గ్రామంలో సుమారు 50 నుంచి 60 గ్రూపు లు ఉంటాయి. వీటికి పొదుపు లెక్కలతో పాటు నెల వారి సమావేశాలు జరుపుకు న్న తీర్మానాలు కూడా వీరే నిర్వహిస్తారు. ఇంత పెద్ద పని చేసినప్పటికీ ప్రభుత్వం వీరిని సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించకపోవడంతో బాధాకరంగా ఉన్నారని సిఏలు నిరసన తెలుపుతున్నారు. వీటితోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు రకాల సంక్షేమ పథకాలు కూడా గ్రామస్థాయిలో ఒక్కొక్క ఇంటికి చేరే విధంగా మాతో పనులు నిర్వహించుకుంటున్నారని అదనపు భారం పడుతుందని తెలుపుతున్నారు. ఇంత పని చేసినప్పటికీ సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించకపోవడంతో ప్రభుత్వం ఫస్ట్ 50 రూపాయలులతో స్టార్ట్అయిందని గతంలో 3000 ఇచ్చేదని ఎప్పుడు 900 పెంచి 3900 రూపాయలు వేతనంగా ఇస్తున్నారని ఎంత వెట్టిచాకిరి చేస్తుంటే 3900 వందల రూపాయలతో కుటుంబాన్ని పోషించుకోవడం వీళ్ళు కాకపోతోం దని వీరికి తక్షణమే పనికి తగ్గట్టుగా వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విచారకరమని గ్రామస్థాయి వివోఏలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఇంత పని చేస్తుంటే 3900 రూపాయలు విడిపించుకోవడం కోసం గ్రామైక్య సంఘాలలో తీర్మానం చేసి అట్టి తీర్మానాన్ని సీసీల వద్దకు పంపి చెక్కు రాసి వారు ఓకే అంటనే అప్పుడు మాకు వస్తున్నాయని ఎవరైనా పడి పడక మాపై కొద్దిమంది ఇబ్బందులు పెడుతుంటే కనీసం కొద్దిపాటి వేతనమైన 3900లకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని నేరుగా మా సొంత అకౌంట్లో వెయ్యాలని అంటున్నారు. వీటికి తో పాటు గ్రామైక్య సంఘాలలో 3900 రూపాయలతో పాటు మరో రెండు వేల రూపాయలు ఆయా గ్రామాల గ్రామైక్య సంఘాలలో పనిచేస్తున్నందున వారికి ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొన్ని గ్రామాలలో గ్రామసంఘాలు 2000 రూపాయలు ఇవ్వడం లేదని మాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. మొత్తం 5900 రూపాయలతో పూట గడవక అప్పుల పాలై పిల్లల చదివించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వం స్పందించి మమ్ములను సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్ కార్డులు మంజూరు చేయించి పనికి తగ్గ వేతనం 26 వేల రూపాయల వేతనం అందివ్వాలని 10 లక్షల రూపాయల సాధన బీమా కల్పించి సర్ఫ్ ఐడి నుండి కార్డులు ఇవ్వాలని రాంబాబు సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనం వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని తెలుపుతున్నారు. లైవ్ మీటింగ్‌లు రద్దుచేసి అర్హులైన వివోఏలను సీసీలుగా గుర్తించే ఏర్పాటు చేయాలని ఆ సంఘం సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

బిర్రు యాకయ్య, వీవోఏల మండల గౌరవ అధ్యక్షుడు, మదనతుర్తి



ఐకెపి వివోఏలను సెల్ఫ్ ఉద్యోగులుగా తక్షణమే గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి కనీస వేతనం 26వేల రూపాయలు ఇస్తూ 10 లక్షల రూపాయల సాధారణ భీమా సౌకర్యం కల్పించాలని సంస్థల పని చేస్తున్నందుకు సెల్ఫ్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వివోఏలకు వ్యక్తిగత ఖాతాలో ప్రభుత్వం వేతనం ఇవ్వాలని వివోఏలపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువ ఉన్నందున విఎల్ఆర్ అభయహస్తం డబ్బులు ఇవ్వాలని లైవ్ మీటింగ్ రద్దు పరచి అర్హులైన మా వివోఏలకు సీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాం.

నిమ్మకంటి ఇందిరా, వీవోఏల మండల కన్వీనర్, నైనాల



కొన్ని సంవత్సరాల నుండి గ్రామస్థాయిలో సీఏలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ మాకు ఇస్తున్నటువంటి వేతనం 39 వందల రూపాయలతో చాలక కుటుంబాలను పోషించుకోలేక మా పిల్లలను చదివించుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే ప్రభుత్వం మాపై స్పందించి సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి పనికి తగ్గ వేతనాన్ని 26వేల రూపాయలు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

గుగులోతు హన్మంతు, వీవోఏల మండలాధ్యక్షుడు, ప్రతీరాంతండా



ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రతి గడపకు చేరేందుకు మా వివోఏలను ప్రభుత్వం వాడుకున్నప్పటికీ స్త్రీల అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్థాయిలో వారి గ్రూపులలో ఇప్పిస్తూ లోన్లను రికవరీ చేస్తూ మన రికార్డు రాస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరం అంటూ ఇప్పటికైనా మమ్ములను సర్ఫ్ ఉద్యోగుల గుర్తించి లైవ్ మీటింగ్‌లను రద్దుపరిచి ఎవరి ఒత్తిడి లేకుండా నేరుగా మా వ్యక్తిగత అకౌంటులో ప్రభుత్వం ఇచ్చే వేతనం 26 వేలకు రూపాయలకు పెంచి ఇవ్వాలని కోరుతున్నాం. ప్రభుత్వం పెట్టే ప్రతి పనికి కట్టుబడిగా ఉండి పనిచేస్తున్నామని అన్నారు. తక్షణమే అధికారులు ప్రభుత్వ స్పందించి మనం గుర్తించాలని కోరుతున్నాం.

బానోతు రమేష్, వివోఏ నల్లగుట్ట తండా



గ్రామాలలో గ్రూపుల సభ్యుల రికార్డులు రాస్తూ వాళ్ళు తీసుకున్న అప్పులను వసూలు చేస్తూ వాళ్లకు రుణాలు ఇప్పిస్తూ పెండింగ్లో ఉన్నటువంటి గ్రూపుల వద్ద నుండి రికవరీ చేస్తూ ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిన అటువంటి వాటిని గ్రామస్థాయిలో ఇంటింటికి అర్థమయ్యేటట్టు తిరిగి ప్రచార నిర్వహిస్తూ ఈ సెల్ఫ్‌లో విధులు వేస్తున్నామని ఎప్పటికైనా మమల్ని గుర్తించి సర్ఫ్ ఉద్యోగులుగా నియమిస్తూ ఎవరితో సంబంధం లేకుండా వ్యక్తిగత ఎకౌంట్లో పనికి తగ్గ వేతనం 26వేల రూపాయలను ఇవ్వాలని కోరుతున్నాం.

నియోజకవర్గ ప్రజలకై రెండు కళ్ళు దానం చేశా

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
నియోజకవర్గ ప్రజలే దేవుళ్ళుగా భావించి, ఉపముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న కాలంలోనే నియోజకవర్గ ప్రజల కోసం తన రెండు కళ్ళు దానం చేశానని, తద్వారా రాబోవు తరాలను చూసుకునే అవకాశం ఉన్నదనే సంతృప్తితో కళ్ళు దానం చేసినట్లు మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ఈనెల 21వరకు శిబిరం కొనసాగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమన్నారు. కెసిఆర్ నాయకత్వంలో వంద రోజుల్లో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాలనేదే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కంటి పరీక్షలు చేసుకున్న వారికి అవసరమైతే కంటి అద్దాలు, శస్త్ర చికిత్సలు, మరింత అవసరమైతే కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చొరవ చూపుతుందని అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం తీరులో కళ్ళు మాత్రమే లోకాన్ని చూస్తాయని తన కళ్ళతో భవిష్యత్తు కాలంలో ప్రతితరాన్ని చూసుకునే విధంగా ఉపయోగపడడంపై ఎంతో సంతృప్తి కల్గుతుందని అన్నారు. కంటి వెలుగును విజయవంతం చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని కరోనా విపత్తులో వారి సేవలు అమోఘమని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, సర్పంచ్ కందుల శ్రీలత, పంచాయతీ కార్యదర్శి అనురాధ, వైద్యులు మానస, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి ఫలాలు ప్రతీ వార్డుకు అందాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్
తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి నిధుల ఫలాలు ప్రతీ వార్డుకు అందించాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలో 14వ వార్డులో ఎమ్మెల్యే శంకర్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డుకు కేటాయించిన 50 లక్షలతో పలు అభివృద్ధి పనుల ఎంపిక కొరకు వార్డులో స్థానిక కౌన్సిలర్ నాయకులతో కలిసి వీధి వీధి తిరుగుతూ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకొని నమోదు చేసుకొని ప్రజల సమక్షంలో అభివృద్ధి పనులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గద్దె రవి, గోగుల రాజు, జనార్ధన్, వార్డు ఇంచార్జ్ చెట్ల కుమార్, నవీన్, ఉపేందర్, రమేష్, డౌలగర్ శంకర్, బత్తుల సారయ్య, జన్ను మహేందర్ పాల్గొన్నారు.

జీపీ రికార్డులను పరిశీలించిన డిప్యూటీ సీఈవో

నవతెలంగాణ-చిన్నగూడూరు
మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో మంగళవారం డిప్యూటీ సీఈవో నర్మద గ్రామపంచాయతీని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు రికార్డులను పూర్తి చేయాలని సూచించారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో పనులు పారిశుధ్యం, డంపింగ్ యార్డ్, నర్సరీలో మొక్కలను పరిశీలించారు. ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీలో మొక్కలు ఎండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాకయ్య, గ్రామ సెక్రెటరీ శ్రీకాంత్, గ్రామస్తులు గంగన్న సత్యహరి ఉన్నారు.



ప్రజలు ప్రతిపక్షాల మాటలను నమ్మరు

ఎన్నికలు ఏవైనా విజయం గులాబీ దే - మాజీ తొలి డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



నవతెలంగాణ-రఘునాథపల్లి
తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు కోరుమాటలను ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బీఆర్ఎస్ అధ్యక్షులు వారాల రమేష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీ కోలాటం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి పేద ప్రజలు ఆదుకుంటున్నారని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా పుకార్లు చేస్తున్నారని వారి పురకార్లను తిప్పికొట్టేందుకు పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణపై వివక్షత చూపుతోందని ధరలను పెంచుతుందని ఆరోపించారు. ఐదోసారి ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశానని, మరొకసారి అవకాశం కల్పిస్తే ప్రజలకు నిరంతర సేవ చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా దళితులు ఉన్న నియోజకవర్గం స్టేషన్‌ఘనపూర్ అని తాటికొండ రాజయ్య తెలిపారు. ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటా ఎల్లవేళలా వారిని ఆర్థికంగా,రాజకీయంగా ఆదుకుంటానని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు గుణపాఠం తప్పదన్నారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బోల్లం మణికంఠ అజయ్, బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్ యాదవ్ వారాల, అశోక్ ముసపట్ల, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధి లింగం వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, బిఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి తిప్పారపు రమ్య బాబురావు, సునీత రాజు, శివకుమార్ గుప్తా పోకల, నామాలబుచ్చయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు యాకస్వామి గౌడ్, శివరాత్రి రాజు, మాల రాజు, దేవస్థానం మాజీ చైర్మన్ చేవెల్లి సంపత్, హైకోర్టు లాయర్ లోకుంట్ల సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనకయ్య పై ఆరోపణలు మానుకోవాలి

కోరం, పొంగులేటి వర్గీయులు



నవతెలంగాణ-బయ్యారం
మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పై అడ్డగోలు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కోరం, పొంగులేటి వర్గీయులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పొంగులేటి, కోరం కనకయ్య పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ హరిసింగ్ ఇటీవలే కోరం కనకయ్యపై అడ్డగోలు ఆరోపణలు చేశారని,ఇలాంటి ఆరోపణలుచేస్తే ఊరుకోమన్నారు. కనకయ్యను జడ్పీటీసీగా రాజీనామా చేయండి అని అనే ముందు, మీ సతీమణి అనగా హరిప్రియను ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని చెప్పాలన్నారు.కనకయ్యను విమర్శించే స్థాయి హరిసింగ్‌కు లేదని,ఇక మీరు చేసిన భూ దందాల గురించి మాట్లాడితే నియోజకవర్గ ప్రజలందరికి పూర్తి స్పష్టత ఉందని పేర్కొన్నారు. 40 ఏళ్ళ రాజకీయాల జీవితంలో కనకయ్య ఎంత సంపాదించారో, ఈ మధ్యనే వచ్చిన మీరు ఎంత సంపాదించారో ప్రజలందరినికి తెలుస్తోందని తెలిపారు. చదువు రాని మూర్ఖుడు అని కనకయ్యను అన్నావే అలా అనడానికి చదువుకున్న నీ జ్ఞానం ఎటు పోయిందని, నువ్వు ఇలా అహంకారంతో మాట్లాడావో ప్రజలందరికి తెలుస్తుందని పేర్కొన్నారు. ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటిని విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్ట్ తీసుకొస్తే నియోజకవర్గ రైతులు ఎంతో అభివృద్ధి చెందుతారని, కానీ ఆ సీతారామ ప్రాజెక్టు విషయంలో మీ అసమర్థత మొత్తం ప్రజలందరికి తెలుసన్నారు. మరోసారి కనకయ్య, పొంగులేటి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కోరం, పొంగులేటి వర్గ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించాలి

యువ నాయకులు అజ్మీర కల్పనా సునీల్ నాయక్

నవతెలంగాణ-బయ్యారం
ఇల్లందు నియోజకవర్గంలోని రైల్వే స్టేషన్ పునరుద్ధరణ చేయాలని యువ నాయకులు అజ్మీర కల్పనా సునీల్ నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ నందు సుమారు దశాబ్దం గడుస్తున్న ఇప్పటివరకు రైల్వేస్టేషన్ అలాగనే ఉందని పేర్కొన్నారు. ఆ ప్రాంతం నుండి నల్ల బంగారాన్ని తరలిస్తున్నారు కానీ అక్కడ స్థానికుల, ప్రయాణికుల ఇబ్బందులను మాత్రం పట్టించుకోని నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గ మేధావులు, ఉద్యోగస్తులు, విద్యావంతులు, రాజకీయ నాయకులు, కుల సంఘాల మేధావులు, ప్రజలు ఆలోచించి ప్రజల సమస్యల కొరకు ఈసారి ఆలోచించే ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

ఆత్మీయ సమ్మేళనానికి సన్నద్ధం



నవతెలంగాణ-చిన్నగూడూరు
ఈ నెల 17వ తేదీన జరగనున్న ఆత్మీయ సమ్మేళనానికి సన్నద్ధం అయ్యేందుకు ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. అదే విధంగా ముఖ్య నాయకులతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికలు మరో ఎనిమిది మాసాల్లో జరగనున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ సూచన మేరకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. చివరి ఆత్మీయ సమ్మేళనంగా మన మండలంలోనే జరగనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంసింగ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మండల నాయకులు మురళీధర్ రెడ్డి, దారాసింగ్, చెన్నయ్య, చెన్నారెడ్డి, ఉపేందర్, మాజీ మరిపెడ కో ఆప్షన్ సభ్యులు ఆయుబ్ పాషా, మండల కోఆప్షన్ సభ్యులు మోసీన్ బేగ్, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కరోనా మళ్లీ విజృంభిస్తుంది జాగ్రత్తగా ఉండాలి

మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవినాయక్



నవతెలంగాణ-మరిపెడ
కరోనా బెడద ఇంకా తీరలేదని, దేశంలో ఒమిక్రాన్ వేరియంట్ వ్యాప్తి చెందుతుందని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవినాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కరోనా మరొమారు విజంభిస్తున్న వేళ అందరు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని సూచించారు. ఈ సారి వచ్చే వేరియంట్ అంత తీవ్రతరం కాకపోయినా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ప్రమాదం పొంచి ఉందని, ఎల్లవేళలా మాస్క్ ధరించటం ఆరోగ్యానికి శ్రేయస్కరం అన్నారు. బుధవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 20 కోవిడ్ పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్ వచ్చిందని, మరొకరికి సింప్టంస్ ఉండటంతో జాగ్రత్తగా ఉండాలని సూచించామన్నారు. ప్రజలందరు ఇమ్యూనిటీ పెంచుకునే విధంగా ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని, కరోనా బారి నుంచి కాపాడుకునేందుకు బలవర్ధకమైన ఆహారం ఒక్కటే మార్గమన్నారు. బహిరంగ ప్రదేశాలకు వచ్చినపుడు భౌతిక దూరం పాటిస్తూ మాస్క్ ధరించటం, శానిటైజర్స్ వాడటం వంటి ముందస్తూ జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచించారు.

మహనీయుల ఉత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్
మహాత్మ జ్యోతిబాపూలే, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపు నిచ్చారు. బుధవారం మహబూబాద్ మండలం విఎస్ లక్ష్మీపురంలో కుల వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ప్రచార నిర్వహించారు. రామ్మూర్తి మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం ఈ దేశానికి పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి నేడు కేంద్రంలో అధికారంలో ఉందని విమర్శించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెలెక్కిన బిజెపి మోడీ సర్కార్ ఆ రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని రామ్మూర్తి విమర్శించారు. లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకి అమ్ముతుందని ఇప్పటికీ 16 కీలక ప్రభుత్వ రంగ సంస్థల అమ్మేసిందని అన్నారు. దీంతో ప్రభుత్వం ప్రవేట్ పరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీన వర్గాల రిజర్వేషన్లకు గండి కొడుతుందని అన్నారు. స్వాతంత్రం కంటే ముందు నుంచి కార్మిక వర్గం ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగువేలుగా మార్చి కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్లకు బొజ్జలు నింపుతుందని దుయ్యబట్టారు. దళిత గిరిజన జనాభా దామాషా ప్రకారం రావాల్సిన నిధులు రాకుండా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీతి అయోగ్ పేరిట నిర్వీర్యం చేస్తుందని రామ్మూర్తి విమర్శించారు. బహుజన కులాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అగ్రకులాల్లో పేదలు రాజ్యాంగ పరిరక్షణ కోసం దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని రామ్మూర్తి ప్రజలకు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సిద్ధార్థ, నరేష్ సాయి, మురళి యుగంధర్, సురేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
హనుమకొండ, వరంగల్
5
గురువారం 13 ఏప్రిల్ 2023







దళితరత్న శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ గ్రామ మాజీ సర్పంచ్, రైతు బంధు సమితి మండల కో -ఆర్డినేటర్ దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్‌ను బుధవారం మండలం లోని ఏనుగల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మాసాని వెంకట్, పార్టీ సీనియర్ నాయకులు మాసాని భాస్కర్, ఏనుగల్ ఒకటవ వార్డు సభ్యులు మాసాని రజనీ కమలహాసన్, పార్టీ సీనియర్ నాయకులు చిర్ర మహేందర్ లు శ్రీనివాస్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలి అని కోరారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో బుధవారం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంజీఎం వైద్యులచే హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు, గుమస్తాలకు ఎంజీఎం వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఫిట్నెస్ సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాడూరి వేద ప్రకాష్, మొగిలి చంద్రమౌళి, సాగర్ల శ్రీనివాస్, అల్లే సంపత్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, ఎంజీఎం హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కుమార్‌రెడ్డి, డాక్టర్ మురళి, సివిల్ సర్జన్ డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రోషన్, డాక్టర్ రుణాల్, డా. రాజేష్, సెక్షన్ ప్రతినిధులు లింగారెడ్డి, వీరా రావు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ యూత్ అసోసియేషన్‌కు ఎమ్మెల్యే చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సిద్దాపూర్ సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ యూత్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తన వంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామ అభివృద్ధిలో యూత్ సభ్యులు చేస్తున్న కృషిని గుర్తించి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సిద్దాపూర్ సర్వాయి పాపన్నగౌడ్ యూత్ అసోసియేషన్‌ను తన స్వంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆరూరి విశాల్ యూత్ అధ్యక్షుడికి సన్మానం చేసి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బండి అనుదీప్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ తాబేటి ప్రణయ్‌గౌడ్, సెక్రటరీ అరవింద్‌గౌడ్, సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ జనగాం ధనలక్ష్మికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద ఔషధ మొక్కలను పెంచండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని గోపాలపూర్ సమీపంలో ఉన్న వరంగల్ ప్రభుత్వ అనంతలక్ష్మి ఆయుర్వేద వైద్యకళాశాలకు సంబంధించిన 19.20 ఎకరాల భూమిలో ఆయుర్వేద ఔషధ మొక్కలు పెంచాలని సీనియర్ సిటిజన్ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం వరంగల్ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ జ్ఞానేశ్వర్‌రెడ్డిని సీనియర్ సిటిజన్ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కలసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వైద్య కళాశాల అభివద్ధికి కషి చేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ విజయ జ్ఞానేశ్వర్ రెడ్డిని సీనియర్ సిటిజన్ సభ్యులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వరంగల్, హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, తేరాల యుగేందర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యాది సభ గోడ పత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి

ఈ నెల 15న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానభవన్‌లో జరిగే పీడిత ప్రజల గొంతుక,అధ్యాపకురాలు కందాల శోభారాణి యాది సభ గోడ పత్రికల ఆవిష్కరణ చేశారు. బుధవారం హన్మకొండ లోని సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉద్యమ మిత్రుల అధ్వర్యంలో ఈ నెల 15 శనివారం నాడు ఉదయం పది గంటలకు హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానభవన్ లో జరిగే పీడిత ప్రజల గొంతుక డాక్టర్ కందాల శోభారాణి యాది సభ "గోడ పత్రికను ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సభలో వక్తలుగా డాక్టర్ చిర్రా రాజు, విద్యార్థులు ప్రవీణ్, సతీష్,ఠాగూర్, అభిలాష్, అభిరామ్, శ్రీకాంత్, సాయి, బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్టుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం టిజిపిఎ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావును కలిసి వినతి పత్రాన్ని హైదరాబాదులో అందజేశారు. కాంట్రాక్ట్ ఫార్మసిస్ట్ అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని, నేషనల్ హెల్త్‌స్కీం ఆర్‌బిఎస్‌కే 104లో పని చేస్తున్న ఫార్మసిస్టులందరిని వెయిటేజ్ ఇచ్చిపర్మినెంట్ చేయాలని, రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఫార్మసిస్టులకు ఫార్మసీ ఆఫీసర్గా మార్చాలని, డిఎం అండ్ హెచ్ఓ ఫార్మసీ స్టోర్ డిఎస్ఓ డిఐఓ జెడ్ఎంఓసిఎంఎస్ అన్నింటిలో ఫార్మ సీ సూపర్వైజ ర్లను రెండుచొప్పున మంజూరు చేయాలని డిమాండు చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించినట్లు తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బత్తిని సుదర్శన్ గౌడ్ తెలియజేశారు.

నీటి శుద్ధీకరణ పథకం అవగాహన సమావేశం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలం అమీనాబాద్ గ్రామంలో నీటి శుద్ధికరణ పథకం-2023 గ్రామ స్థాయి అవగాహన సమావేశం గ్రామ సర్పంచ్ సిద్దేన రమేష్ అధ్యక్షతన స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో లింగగిరి సర్పంచ్ మాధారపు భాస్కర్,శంకరం తండా గ్రామ సర్పంచ్ భద్రు నాయక్,ఉప సర్పంచ్ లింగస్వామి,అధికారులు ఆల్లకుంట సంపత్,అదునూతల శ్రీనివాస్ రావు,వార్డ్ సభ్యులు స్వరూప లింగమూర్తి,చీర అశోక్,మురహరి లలితశంకర్, రేవతి దామోదర్,బరిగేల రాణి సారయ్య,గ్రామస్థులు,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కాజీపేట

ఆర్థిక పరమైన కారణాలు, కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురై నాలుగు రోజులక్రితం ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు, కాజీపేట ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన చెవుల రమేష్ (38) అనే వ్యక్తికి 15 ఏళ్ల క్రితం సంధ్య అనే మహిళతో వివాహమై ఇద్దరు కుమారులు ఉన్నారు.బుధవారం ఉదయం రమేష్ ఉంటున్న ఇంటినుండి దుర్వాసన రావడం తో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకు న్న పోలీసులు ఇంటిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్ కి ఉరి వేసుకుని రమేష్ మతి చెందినట్లు గుర్తించారు. మతుడు సుమారు నాలుగు రోజుల క్రితమే ఆత్మ హత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలి పారు. ఆర్థిక పరమైన కారణాలు, కుటుంబ సమస్యలతో రమేష్ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని రమేష్ తమ్ముడు చెవుల అర్జున్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాజీపేట ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని పుప్పాలగుట్ట బ్యాంక్ కాలనీ లో రూ.28 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిరంజీవి, శ్రీనివాస్, రామకృష్ణ, ఉమ, బ్రహ్మచారి, సురేందర్, సతీష్, షారుక్, అనిల్, వినయ్,శరత్,వినోద్‌లు పాల్గొన్నారు.

ముందస్తు సమ్మె నోటీసు...

నవతెలంగాణ-ఖానాపురం

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఎంపీపీ ప్రకాష్ రావు, ఎంపీడీవో సుమనవాణికి ముందస్తు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులలో చేరి నేటికీ నాలుగేళ్ళ పూర్తి కావడంతో వారికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. 28న నిరసనలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బత్తిని స్వప్న శ్రీని వాస్, ఎంపీఓ రవి, ఏపీవో సునీత, ఈసీ అరుణ్ కుమార్, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మూడుచెక్కలపల్లి, తండా గ్రామాలలో ఎక్సైజ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుడుంబా తయారీ కేంద్రాలపై సంయుక్తంగా దాడులు నిర్వహించగా 20 లీటర్ల నాటుసారా లభించగా సీజ్ చేసి, మూడు వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారీదారులైన గుగులోతు కిషన్, భూక్య మంగమ్మ, గూగుల్ శ్రీదేవి పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నల్లబెల్లి ఎస్సై సురేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవీందర్, జంపయ్య ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

కందాల శోభారాణి యాది సభను విజయవంతం చేయండి

హనుమకొండ : ఈనెల 15న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్‌లో నిర్వహించనున్న పీడత ప్రజల గొంతుక ,కే యు అధ్యాపకురాలు దివం గత డాక్టర్ కంచాల శోభారాణి యాది సభను విజయవంతం చేయాలని కేయూ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఉద్యమ మిత్రుల ఆధ్వర్యంలో శోభారాణి యాది సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ రామబ్రహ్మం, నల్లెల రాజయ్య, రాజేంద్రప్రసాద్ అవినాష్, లావణ్య, సాయి, భరత్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

సామాజిక న్యాయం కోసం పోరాడుదాం
ఏప్రిల్ 13న పది కిలోమీటర్ల పాదయాత్ర
సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాజ్యాంగాన్ని రక్షించుకుందాంమనువాదాన్ని మట్టుపెడదాం అనే నినాదంతో సీఐటీయూ సామా జిక న్యాయవారోత్సవాలను నిర్వహిస్తుందని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. సామాజిక న్యాయవారోత్సవాల్లో భాగంగా బుధవారం కాకతీయ యూనివర్సిటీలో సామాజిక ఉద్యమ నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాసంఘాలకు అండగా కార్మిక వర్గం నిలుస్తుందన్నారు. అందుకోసం సంఘీభావ నిధిని సేకరిస్తున్నామన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా రాబోవు కాలంలో సీఐటీయూ పెద్దఎత్తున పోరాటాలు చేస్తుందన్నారు. గడిచిన 9 ఏళ్లలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూడు రేట్ల హింస ఈ కాలంలో పెరిగిందన్నారు. మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లోని ఊనా పట్టణంలో ఆవు మాంసం వలుస్తున్నారనే నెపంతో నలుగురు దళిత యువకులను చెట్టుకుకట్టేసి కొట్టారన్నారు. ఒకదళితుడు గుర్రం ఎక్కాడని కింద పడేసి కొట్టి చంపారని, యూ పీలో ఓ దళిత యువతిని హత్రాస్‌లో గ్యాంగ్ రేప్‌చేసి నాలుకకోసి నడుమువిరిచినా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా తీసుకోలేదన్నారు. హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మరణిస్తే కనీసం ఆ శవాన్ని కూడా కుటుంబానికి ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అన్ని రకాల పీడన దోపిడీల నుండి సంపూర్ణ విముక్తి కొరకు సీఐటీయూ నిలబడుతుందన్నారు. నేటికి కులవివక్ష, అంటరానితనం కొనసాగుతుందన్నారు.

పండుగలు ఉత్సవాలలో దళితు లను అంటరాని వారిగా దూరం పెట్టడం, దళితులు చైతన్యం ప్రదర్శిస్తే వారిపై భౌతిక దాడులు చేయడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆ రాజ్యాంగంలోఅనేక సవరణలకు పూనుకుం టున్న దన్నారు.ఆ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరము భారత కార్మిక వర్గం మీద ఉందన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఏప్రిల్ 13న పది కిలోమీటర్ల పాదయాత్రను సీఐటీయూ చేపడుతుందని దానిని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టెక్నికల్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.రవికుమార్, క్లాస్ ఫోర్త్ యూనియన్ జనరల్ సెక్రటరీ, ఆల్ యూనివర్సిటీస్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, కాకతీయ యూనివర్సిటీ సీఐటీయూ అధ్యక్షులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, నాయకులు రాజేందర్, మధు, సందీప్, నయీం, తోట ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ సభ్యులు తమ పూర్తి సమాచారాన్ని అందజేయాలి

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి / హనుమకొండ

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యత్వం కలిగిన సభ్యులు తమపూర్తి వివరాలను ప్రెస్ క్లబ్‌లో అందజేయాలని వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో బుధవారం కార్యవర్గ అత్యవసర సమావేశం క్లబ్ ప్రధానకార్యదర్శి బొల్లారం సదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమగ్ర సమాచార పత్రం రూపకల్పన, విధివిదానాలపై చర్చించారు. క్లబ్ సభ్యత్వం కలిగిన ప్రతిసభ్యుడి పూర్తి సమా చారం ప్రెస్‌క్లబ్‌లో అందుబాటులో ఉండేవిధంగా ఆన్‌లైన్ చేయాలని ఏకగ్రీవ తీర్మాణం చేసి సంబంధి త పత్రాలను ప్రతిసభ్యుడికి అందేలా చూడాలని నిర్ణయించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సమగ్ర సమాచారం సేకరించడానికి రూపొందించిన సమాచార పత్రాలను ప్రెస్‌క్లబ్ కమిటీ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో సభ్యత్వం ఉన్న సభ్యుల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించిందన్నారు. సభ్యుల కు పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందజేయాలనే సదుద్దేశం తోనే సభ్యుల వ్యక్తిగత, కుటుంబ, ఉద్యోగ వివరాలన్నింటినీ సేక రిస్తు న్నట్లు తెలిపారు. ఈనెల 20వరకు సభ్యులు తమసమాచారాన్ని ప్రెస్‌క్లబ్‌లో అందజేయా లని ఆయన సూచించారు. ప్రతిరోజు క్లబ్ పనివేళలో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు సమాచార పత్రాలను సభ్యుల నుంచి స్వీకరిస్తామని తె లిపారు. సమాచార పత్రాలు ప్రెస్‌క్లబ్‌లో అందుబాటులోఉంటాయని ప్రతిఒక్కరూ సమాచారాన్ని అందజేయాలన్నారు. సమాచార పత్రానికి సభ్యుడి ఫొటో, కుటుంబ సభ్యుల ఫొటో లు, ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులు, ప్రెస్ క్లబ్ ఒరిజి నల్ ఐడెంటిటీ కార్డు, పని చేస్తున్న సంస్థ జారీ చేసిన గుర్తింపుకార్డు జిరాక్స్, అక్రిడేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులను జత చేయాలని తెలిపారు. సమాచారం అందించని సభ్యులకు సంక్షేమ, అభివద్ధి ఫలాలను అందించడం జరగదని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్‌రావు, అల్లంరాజేష్‌వర్మ సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీశ్, జనగాని ఆంజనేయులు,నయీంపాష, గుండబోయిన దిలీప్‌కుమార్, కందుకూరి సంజీవ్, నన్నపనేని భరత్‌కుమార్,మంచాలరాజు,విజయ్‌రాజ్ పాల్గొన్నారు.

'ఉపాధి'పై కేంద్రం షరతులు ఎత్తి వేయాలి : పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై షరత్తులు ఎత్తివేస్తూ వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని గురిజాల గ్రామంలో నిర్వహించిన ఉత్తర యుద్ధం నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే ప్రధానడిమాండ్‌పై జాబ్ కార్డుదారులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ ఆకాంక్ష ను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు అనేక షరత్తులు విధిస్తూ కూలీలకు పనిదినాలు లేకుండా చేస్తుందని విమర్శించారు.షరత్తులనువెంటనే ఎత్తివేయాలని కూలీలకు యేడాది మొత్తంగా పనిదినాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలోతీర్మాణం చేసి పంపించగా కేంద్రం పట్టించుకోకుండా రైతులకు, కూలీలకు ఉపాధిపై భరోసా లేకుండా చేస్తుందని విమర్శించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి పోస్టు కార్డు ఉద్యమం ద్వారా నిరసన తెలియజేయడంపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొంటూ కూలీలు నిరసనతెలిపి దిగ్విజయం చేయడంపై డిమాండ్ ఎంతటి తీవ్ర స్థాయిలో ఉందో కేంద్రం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ, జెడ్పీటీసీ కోమండ్ల



జయమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తర యుద్ధ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అశోక్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఉత్తర యుద్ధ కార్యక్రమంలో రైతులు, ఉపాధి హామీ కూలీలు తో పాటు ఎమ్మెల్యే పాల్గొని తపాలా కార్డులు కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ వారికి పోస్ట్ చేసి నిరసనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో మోడీ ప్రభుత్వం ఉందని, మోడీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలకు రైతులు, ఉపాధి హామీ కూలీలు రోడ్డున పడ్డారని అన్నారు. కేంద్రం దిగి వచ్చి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేసేదాకా ఉద్యమాన్ని కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఉత్తర యుద్ధ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొని నిరసనలు తెలపడం సంతోషకరమని అన్నారు. పార్టీలకతీతంగా గ్రామస్తులందరినీ ఏకం చేస్తూ, దిగ్విజయంగా నిర్వహిస్తున్న ఉత్తర యుద్ధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, వైస్ ఎంపీపీ రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ గొర్రె కవిత రవి, రైతులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని నల్లబెల్లి సర్పంచ్ నానేబోయిన రాజారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ రాజారాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావే శంలో టీఆర్ఎస్ కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చట్టపల్లి మురళీధర్, ఎంపీటీసీ జన్ను జయరావు, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ గుప్తా, రైతు సమన్వయ సమితి మండల సభ్యులు గోనెల పద్మ నరహరి, పోతులూరి సుభాష్, గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఉడుత వినోద వీరన్న, వేల్పుల రవి, రాజన్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ఉపాధి హామీ కూలీలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ కాన్స్‌ట్యూషనల్ మార్చ్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఓల్డ్ పెన్షన్ సాధనే లక్ష్యంగా ఈ నెల 16న వరంగల్ హన్మకొండ సీపీఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో చేపట్టిన సీపీఎస్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ బైక్ ర్యాలీ, పాదయాత్రను విజయవంతం చేయాలని ఉమ్మడివరంగల్ జిల్లా టీఎస్‌సీపీఎస్ ఈ యూ డిపార్ట్‌మెంట్ ఫోరం కన్వీనర్ దొడ్డపాటి హరికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో వరంగల్, హన్మకొండ సీపీఎస్ జిల్లాల బాధ్యులు ర్యాలీ విజయవంతం చేయాలని కోరుతూ బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గ సభ్యులను, సీపీఎస్ ఉద్యోగులను కలిసి ఓపీఎస్ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ ఎన్ఎంఓపీఎస్-టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 16న ఆదివారం రోజున కాన్స్టిట్యూషనల్ మార్చ్‌ని వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

కాన్స్టిట్యూషనల్ మార్చ్‌ని ఏప్రిల్ 16న ఎంజీఎస్ జంక్షన్ నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభమై హన్మకొండ ఏకశిల పార్క్ వరకు బైక్ ర్యాలీగా చేరుకుంటుందన్నారు. అక్కడి నుండి ఉదయం 8 గంటలకు పాదయాత్రగా వరంగల్ కలెక్టరేట్ వరకు వెళ్లి వినతి పత్రం అందజేసి తదుపరి పాదయాత్రగా హన్మకొండ కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్, జనరల్ సెక్రెటరీ కొండ శ్రీనివాస్, షేక్ అఫ్జల్, మునిసిపల్ జాక్ అధ్యక్షులు గౌరి శంకర్, ధర్మరాజు, బొట్ల రమేష్, బాకం సంతోష్, రావుల ఆనంద్, చార్లెస్, శివరాజ్, అఖిల్, సుష్మితరెడ్డి, రజిత, జాన్సి, స్వప్న, దివ్య, జ్యోతి, మేకల మానస, మహేష్, అరుణ్, విజయ్‌వర్ధన్, రాజేష్, మనోజ్, ప్రశాంత్, సందీప్, సురేష్, చిలుక రవి, ఫిరోజ్, శోహెల్, రాజు, రమేష్, గఫూర్, పాల్గొన్నారు.

స్కేల్ సరిచేసిన దాన్ని పొందుపరిచి నివేదిక ఇవ్వాలి

నవతెలంగాణ-సుబేదారి

పిఆర్సి నివేదికలో స్కేల్ సరిచేసిన దాన్ని పొందుపరిచి నివేదిక ఇవ్వాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ)వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండమల్ల రవి, ప్రధాన కార్యదర్శి నాలిక ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు, మహ్మద్ రజాక్ లు అన్నారు. బుధవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ట్రెంగ జిల్లా ఉపాధ్యక్షులు బుస సుధాకర్, ప్రియాంక, హంస నరేందర్, మార్త కష్ణ స్వామి, చంద్రమోహన్, సాంబయ్య, రాంబాబు, చేనమల్ల స్వామి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీలో మహనీయుల జయంతి ఉత్సవ సభ

నవతెలంగాణ-సుబేదారి

డిఎంఎస్ఎ, డిబిఎస్ఎ, టిబివీస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోఆర్ట్స్ కాలేజ్ లో మహనీయుల జయంతి ఉత్సవ సభ నిర్వహించారు. మహాత్మ జ్యోతి బాపూలే ,డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని డిఎంఎస్ఎ, డిబిఎస్ఎ, టిబివీస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బొట్ల తేజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బన్న ఐలయ్య మాట్లాడుతూ ఈ దేశం కుల వివక్షతో నిర్మాణమైన దేశం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రజలను చదువుకు ,సమానత్వానికి ,కనీసం మనిషిగా బ్రతికే హక్కులను దూరం చేసిన ఈ వ్యవస్థను చదువు ద్వారా సంస్కరించిన మహనీయులు మహాత్మ పూలే,అంబెద్కర్ అని ఈ సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేసిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రో. జీ హనుమంతు మాట్లాడుతూ మహాత్మ పూలే అంబెద్కర్ వేల ఏళ్ల కుల సమాజానికి అక్షరాన్ని అందించి గొప్పగా ఆత్మగౌరవంగా బ్రతికే హక్కులను చదువు ద్వారా కల్పించిన మహనీలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీవీ కన్వీనర్ తిరుణహరి శేషు, చిర్ర రాజు, డిబిఎస్ఎ జిల్లా అధ్యక్షుడు సురేందర్, భీమ్ డ్రమ్ రాష్ట్ర నాయకుడు రజినీకాంత్, ఠాగూర్ కొబ్బర్, యోగి టాపర్ ,వెంకటేష్ ,క్రాంతి అభినయ్ ,తపస్వి,తులసి మహేష్,విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దళితులను అవమాన పరిచిన వ్యక్తి విగ్రహ ఆవిష్కరణకు అనర్హుడు

నవతెలంగాణ-పరకాల

బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడుతూ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితులకు మోసం చేసిన నాయకుడు కేసీఆర్ అని ఆయనను ఆదర్శంతీసుకొని ప్రతి ఎమ్మెల్యే కూడా అలాగనే దళితులను మోసం చేస్తున్నారని అన్నారు. పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి సమావేశాలలో దళితులు అన్ని కార్యాలయంలో పనిచేస్తున్నారని వాళ్ల వల్లనే తెలంగాణ అభివృద్ధి చెందలేదని దళితులను కించపరిచిన ఎమ్మెల్యే పరకాల పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురు ప్రసాద్, ఆర్ పి జయంతి లాల్, ఎర్రం రామన్న, గాజుల నిరంజన్, సంఘ పురుషోత్తం, మారేడు కొండ భాస్కరాచారి, సత్యనారాయణ, రాజభద్రయ్య, వెంకటస్వామి, ఆకుల రాంబాబు, పున్నం అశోక్, పిట్ట కిషోర్, బిరం రాజరెడ్డి, మెంతుల సురేష్, బొచ్చు శ్రీనివాస్ బండారి కష్ణ, బలభద్ర రాజు అల్ల నరేష్ పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సంబరాలు

నవతెలంగాణ-సంగెం

జూనియర్ పంచాయతీ సెక్రెటరీలుగా పనిచేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలంపూర్తయిన సందర్భంగా మండలంలోని పంచాయితీ కార్యదర్శులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి హాజరై మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శుల నియామక ఆలోచన గొప్పనైనదని కొనియాడారు. రాబోయేకాలంలో పూర్తిస్థాయి ఉద్యోగులుగా మిమ్మల్ని తప్పకుండా గుర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి, ఎంపీడీవో కొమురయ్య, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఏపీఓలక్ష్మి, జేపీఎస్‌ల అధ్యక్షుడు రమేష్, ఖలీల్ పాషా, సీనియర్ అసిస్టెంట్ శత్రుఘ్నడు, ఓం ప్రకాష్, జేపీఎస్‌లు కిరణ్, వాజీబ్, రామకృష్ణ, స్వప్న, శ్రీలత, మమత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన కేఎంసీ ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ లోని కేఎంసీ మరమత్తులకు రూ.2 కోట్ల 5 లక్షల 50 వేలు మంజూరు చేయించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని బుధవారం కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, ఆర్‌అండ్‌బి అతిథి గహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నిధులను కేఎంసీలో గర్ల్స్ హాస్టల్, జూనియర్ డాక్టర్స్ హాస్టల్ మరమ్మతులతో పాటు పీజీ హాస్టల్ ఫర్నీచర్ కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందన్నారు. కాగా, పనులు నాణ్యంగా జరిగేలా చూసి, నిధులను సద్వినియోగం చేయాలని మంత్రి ఎర్రబెల్లి సూచించారని ఆయన పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ధర్మారం (ఇప్పలపల్లి) అంగన్వాడి సెంటర్లో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడిఎస్ సూపర్వైజర్ కె.శ్రీదేవి, ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు, ప్రీస్కూల్ పిల్లలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్ జి. అనిత, ఆయాలు జి.సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు సిద్ధం : జేపీఎస్

నవతెలంగాణ-చెన్నారావుపేట

నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి, ఓపిఎస్‌లను జేపీఎస్ లుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక ఎంపీపీ బాదావత్ విజేందర్ కు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గురువారం లిఖితపూర్వకమైన నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కేక్ కట్ చేసి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఎన్నో కష్టసుఖాలను ఎదుర్కొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివద్ధి పనులను గ్రామస్థాయిలో అమలు చేస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది ప్రతి కార్యదర్శి వృత్తినే ప్రాణంగా పెట్టి ఎంతో క్రియ శీలకంగా పనిచేస్తున్నామన్నారు.ఇప్పటివరకు రెగ్యులరైజ్ గురించి ఎటువంటి ఉత్తర్వులు వెలువడ లేదని, టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిన విధంగా 15రోజుల గడువు అనంతరం నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భారతి, ఎంపీ ఓ శ్రీధర్ రాజ్, ఏపీవో అరుణ, సూపర్డెంట్ దయాకర్, సీనియర్, జూనియర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీమాసొమ్ము అందజేత

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార సంఘంలోని సభ్యులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలకు బీమా సొమ్మును అధ్యక్షుడు చిర్ర మొగిలి బుధవారం అందజేశారు.సంఘంలోని సభ్యులు రాగిరి శివారెడ్డి,చింతకింది సతీష్ ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. బుధవారం సంఘ కార్యాలయంలో సామూహిక భీమా అభయనిధి, ఇన్సూరెన్స్ తో పాటు పొదుపు డబ్బులు కలిపి విజయలక్ష్మికి రూ.88,686, గౌరికి రూ.65,146 బాధిత కుటుంబాలకు నగదుబీమా అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కాగితాల జగన్నాథచారి,చిర్ర ప్రకాష్, బొజ్జ సురేశ్, చిర్రచంద్రకాంత్,చింతాకుల సురేందర్,చిర్ర గోపి,రావుల శ్రీనివాస్,గాదె ఇంద్రయ్య,సంఘ గణకులు కూచన కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

భూఆక్రమణదారులపై పిడి యాక్ట్ నమోదు చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమిస్తున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని తెలంగాణ భూములు, చెరువుల పరిరక్షణ మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమళ్ళ లక్ష్మణ్ పోలీస్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం లక్ష్మణ్ మండలి ప్రతినిధులతో కలిసి వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా నగరంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు ఏ విధంగా కబ్జాకు గురవుతున్నాయో లక్ష్మణ్ కమిషనర్ కు వివరించారు. అనంతరం కమిషనర్ రంగనాథ్ ను శాలువాతో సత్కరించి, మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో మండలి ప్రతినిధులు పోతన వెంకటేశ్వర్లు, కేడల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత టాలెంట్ టెస్టును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సంగెం

ఉచిత నవోదయ టాలెంట్ టెస్ట్ ను జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ట్రస్మా ప్రధాన కార్యదర్శి కాసం చంద్రారెడ్డి అన్నారు. నవోదయ ఉచిత టాలెంట్ టెస్ట్ నిర్వహణ కోసం బుధవారం రవిచంద్ర స్కూల్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 23న సంగెం రవిచంద్ర స్కూల్లో నవోదయ ఎంట్రన్స్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నవోదయ ఎంట్రన్స్ పరీక్ష రాయబోవు విద్యార్థిని విద్యార్థులు వారికున్న ఎన్నో సందేహాలను నివత్తి చేసుకోవడానికి ఉచిత నవోదయ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని అన్నారు. పరీక్ష నిర్వహణ కోసం ఫీజు ఏమిలేదని, ఉచితభోజన వసతిని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నవోదయ ఎంట్రన్స్ రాయబోయే విద్యార్థిని,విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా మీడియా కన్వీనర్ మచ్చిక వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు సింగారపు లక్ష్మణ్, సురేష్,డాక్టర్ కాసం క్రాంతికుమార్,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బందం పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి కార్పొరేటర్ ఆహ్వానం

నవతెలంగాణ-మట్టెవాడ


వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఆప్యాయంగా పలకరించే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా డివిజన్ అధ్యక్షుడు పోలేపాక నాకు ఇంటికి వెళ్లి ఆయనకు బొట్టు పెట్టి ఆత్మీయ సమ్మేళనానికి రావాల్సిందిగా ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో పోలెపాక సుందర్, దౌడు మల్లేశం పోలేపాక అనిల్ నమిలి సూరయ్య గణిపాక యశ్వంత్, నవీన్ ,సౌందర్య, శోభ, జన్ను సతీష్ ,గద్దల దయాకర్, సిలివేరు మొగిలి, తదితరులు పాల్గొన్నారు.


పేదలకు అండగా సీఎం రిలీఫ్‌ఫండ్
ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-నడికూడ

అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలానికి చెందిన లబ్దిదారులకు చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రజల అభ్యున్నతికి తమవంతు తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి, నడికుడ మండల సర్పంచులు పాలకుర్తి సదానందం గౌడ్, గూడెం కష్ణమూర్తి, పెండ్లి రాజు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







పంచాయితీ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

పంచాయతీ కార్యదర్శుల సంఘం స్టేషన్‌ఘన్‌పూర్ మండల కమిటీ నూతన కార్యవర్గం బుధవారం ఎన్నికయ్యింది. నూతన అధ్యక్షునిగా లకావత్ సంతోష్, ఉపాధ్యక్షులుగా ఇల్లందుల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా జిల్లెల శేఖర్, కోశాధికారిగా రొయ్యల నరేష్, సంయుక్త కార్యదర్శిగా జేసుమని, కన్వీనర్‌గా వేణుగోపాల్, ఈసీ సభ్యులుగా శారద, భవాని, అశోక్, అనురాధ, ఇర్ఫాన్, అవినాష్‌తో పాటుగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం తమకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మండలంలో మంత్రి ఎర్రబెల్లి పర్యటన

తహశీల్దార్ రమేష్ బాబు



నవతెలంగాణ-పెద్దవంగర

నేడు మండలంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించనున్నట్లు తహశీల్దార్ రమేష్ బాబు బుధవారం ప్రకటన తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీతో పాటుగా, మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.

పంచాయతీ రెగ్యులరైజ్ కోసం ఎంపీపీకి వినతి



నవతెలంగాణ-లింగాలఘనపురం

పంచాయతీ కార్యాదర్శులు 4 సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ అయిపోయినందున, వారిని రెగ్యులరైజ్ చేసే విధంగా స్టేషన్‌గన్పూర్ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్యతో చర్చించి, వారి ద్వారా ఈ విషయాన్ని తెలంగాణ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన మండలంలోని గ్రామాలకు అవార్డులు రావడం ఎంతో ఆనందంగా ఉందని, కొన్ని కొన్ని సందర్భాలలో పంచాయతీ కార్యదర్శుల పై అధిక పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఎంతో బాధ్యతాయుతంగా పనిచేసి అన్ని గ్రామాలను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేశారని అభినందించడం జరిగింది. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్ విషయాన్ని కూడా ఎమ్మెల్యే రాజయ్య దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. అనంతరం జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది : ఎంపీపీ నాగిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని పలుగ్రామాలకు చెందిన బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కారి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషితో పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు సీఎం సహాయనిధి చెక్కులు అధికంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యాల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్న బాధితులను సీఎం సహాయ నిధి నుండి ఆదుకునేందుకు మంత్రి ఎర్రబెల్లి కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని, సీఎం కేసీఆర్ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాటూరి యాకయ్య, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవానాయక్, టిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు ధారావత్ యాకుబ్ నాయక్, నాయకులు కరుణాకర్ రెడ్డి, విజయ్ కుమార్, యాకయ్య పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల, ఉద్యోగుల పీఆర్సీని తక్షణమే అమలు చేయాలి



ఎస్ఈ తక్కళ్లపల్లి వేణు మాధవ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యుత్ సంస్థ కార్మికులకు, ఉద్యోగులకు పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని విద్యుత్ రంగ శాఖ ఎస్ఈ తక్కళ్ళపల్లి వేణు మాధవ్ డిమాండ్ చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలో సబ్ డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో జాక్ కమిటీ సభ్యులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తంగా విద్యుత్ సంస్థలలో 70 వేలకు పైగా ఉన్నటువంటి కార్మికులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెల 2022 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని వెనువెంటనే అమలు చేయడం వలన మూడు లక్షల కుటుంబాలకు న్యాయం జరుగుతున్నదని వారు పేర్కొన్నారు. నేడు భూపాలపల్లిలో జరిగే సమ్మెకు విద్యుత్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. వేతన సవరణ 2022, 1999నుంచి 2004 ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్, అర్టిజన్ సమస్యలు నెరవేరే వరకు ఉద్యమించాల్సినదేనని అన్నారు. పీఆర్సీ ఫిట్మెంట్ ఇవ్వడం ఆలస్యం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య పూరితంగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని, తమ సమస్యల్ని పరిష్కరించాలనీ కోరారు. నాలుగు సంవత్సరాలకు 35 శాతం ఫిట్ మేంట్ ఇవ్వాల్సి ఉండగా 6 శాతం మాత్రమే ఇస్తామనడం అన్యాయమని ఒక ప్రకటనలో తెలిపారు. 2018లో పీఆర్సీ ఫిట్ మేంట్ 35 శాతం ఇచ్చారని, గతంలో మాదిరిగా ఈసారి కూడా 35 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై ఈనెల 17న జరిగే సమ్మెలో భాగంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సమ్మె గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్టీ విజయ్ కుమార్, ఏడీఈ జీ. సత్యనారాయణ, శ్రీధర్ ప్రభావతి, కన్వీనర్ శంకర్, నరేందర్ రెడ్డి, ఏఈ సుమన్, వరుణ్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఐలేష్, రాంబాబు, రాజకుమార్, పెద్దిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలయ్య , సాంబరాజు , సాధన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫూలే, అంబేద్కర్ ఆలోచనతో యువత ముందుకు నడవాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్



నవతెలంగాణ-మరిపెడ

మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా సాగే పోరాటంలో యువత కలిసి రావాలని, ఐక్య ఉద్యమాలతో బీజేపీ మత ఉన్మాదాన్ని తిప్పి కొడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు అనుభవాలు ఈ దేశానికి ఎంతో అవసరమని సీఐటీయూ మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ అన్నారు. బుధవారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలను మరిపెడ పట్టణ కేంద్రంలోని లోక్యా తండా లోసిఐటియు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు మాట్లాడారు. ఈ దేశంలో మనువాదుల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలపై నిరంతరం దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు కులదహంకర హత్యలు జరుగుతున్నాయన్నారు. భారతరాజ్యాంగం కల్పించిన మూల సూత్రాలకు పాలకులు భంగం కల్పిస్తున్నారని ఆరోపించారు.ప్రగతిశీలశక్తులు ఐక్యమై ఫాసిజంపై ఉద్యమించాలన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మలిచి అణగారిన వర్గాల జీవితాలలో మార్పు రావాలంటే విద్య ద్వారానే సాధ్యమని, భావించి అసమానతలు, వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు 18వ శతాబ్దంలోనే సాగించిన గొప్ప వైతాళికుడు పూలే అన్నారు. నేడు భారతావనిలో ఫాసిస్ట్ శక్తుల ఆగడాలపై మత ప్రాంతీయ మత విద్వేశాలను రెచ్చగొడుతూ తమ రాజకీయ లబ్ది కోసం బిజెపి ఆర్ఎస్ఎస్ అసమానతలను పెంచి పోషిస్తున్న ఫాసిస్ట్ శక్తుల పై పూలే, అంబేద్కర్ అభ్యుదయవాదులు కలిసి పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ కాగితపు రాంబాబు, మండల అధ్యక్షులు ధారావత్ వెంకన్న, కోశాధికారి భానోత్ మల్సూర్, మట్టే మురళి, సీనియర్ నాయకులు మాలకొండయ్య,బొడ్డుపల్లి వెంకన్న, కామ్రేడ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాల సందర్భంగా కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల కోసం జ్యోతిరావు పూలే చేసిన త్యాగం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు,మండల అధ్యక్షులు తప్పెట్ల విజయ్, మండల కోశాధికారి పత్తిపాటి వినయ్, నాయకులు చింత వెంకటేష్, నందిపాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మానవ సంబంధాలకు సజీవ సాక్ష్యం బలగం

తొర్రూరు ఎస్సై గండ్రాతి సతీష్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మానవ సంబంధాలకు సజీవ సాక్ష్యం బలగం సినిమా అని స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని వెంకటాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆరు బయట తెరపై బలగం సినిమాను ప్రదర్శించారు. బలగం సినిమా ప్రదర్శనను ఎస్సై సతీష్ ప్రారంభించి మాట్లాడారు.ఆయా గ్రామాల్లో ఇండ్లకు తాళాలు వేసి ఊరి నడిబొడ్డున ప్రదర్శించిన సినిమాకు తరలివచ్చిన అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం గ్రామాల్లో తెరలపై సినిమా ప్రదర్శనలకు గ్రామస్తులు తరలివచ్చి సినిమా ఆసాంతం వీక్షించి ఆ అనుభూతులను తోటి గ్రామస్తులతో కలబోసుకునే వారని గుర్తు చేశారు.సినిమాల్ని ప్రొజెక్టర్ల ద్వారా ఊరి కూడళ్లలో బహిరంగంగా ప్రదర్శించడం ముప్పై ఏళ్ల కిందటి ముచ్చటని,బ్లాక్ అండ్ వైట్ జమానాలో ఎన్టీఆర్, ఏఎన్నార్ నటించిన పౌరాణిక, కుటుంబ కథా చిత్రాలను పండుగలు,ఉత్సవాల సమయాల్లో గుడి ప్రాంగణాల్లో ఇలా తెర కట్టి ప్రదర్శించేవారని గుర్తు చేశారు.కొన్నేళ్ల తర్వాత 'బలగం' సినిమాతో అందరూ ఊరి కూడళ్లలో ఒక్కచోట చేరి చిత్రాన్ని చూసే అవకాశం దక్కిందన్నారు.

గ్రామాల్లో ఈ సినిమా చూసి అనుబంధాలు తలుచుకొని మహిళలు,వద్దులు కండ్లు ఒత్తుకుంటూ కనిపిస్తున్నారని, చెదిరిపోయిన తమ బలగాన్ని గుర్తు చేసుకొని గుండె బరువుతో ఇండ్లకు వెళ్తున్నారన్నారు. కుటుంబ విలువలను తెలియజేస్తూనే తెలంగాణ సంస్కృతి మూలాలు, ఆచార వ్యవహారాల్ని ఎలాంటి కత్రిమత్వం లేకుండా సహజంగా తెరపైకి తీసు కొచ్చిన బలగం వంటి చిత్రాలు మరిన్ని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకుడు గిద్దెరాం నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంధాలను బలపరుస్తున్న బలగం

ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్

బచ్చన్నపేట : నానాటికి సమాజంలో అడుగంటి పోతున్న విలువలు మానవ సంబంధాలు బంధాలను గుర్తు చేస్తూ వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తూ తీసిన బలగం సినిమా రాష్ట్ర ప్రజలను బలగాలుగా ఉంటే ఇంత మంచిగా ఉంటుందా అని ప్రతికుటుంబ సభ్యులు ఆలోచిస్తూతాము కూడా ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించుకుంటున్నారు. బుధవారం బచ్చన్నపేట మండలంలో వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా బలగం సినిమాను తెరలు కట్టి చూపిస్తున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని బిజెఆర్ గ్రౌండ్ వద్ద ప్రదర్శించారు. ఈ చిత్రాన్ని చూసిన ప్రజలు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ బోరణ విలపించసాగారు. కొన్నేళ్ల తర్వాత 'బలగం'సినిమాతో అందరూ ఊరికూడళ్లలో చిత్రాన్ని చూసే అవకాశం దక్కిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కర్రె అన్వేష్ ఆల్వాల రాజు, అల్వాల అనిల్ కుమార్, కొల్లూరి సంపత్,అల్వాలరాజేష్, బవాండ్లపల్లి సాయిబాబు, పైస ప్రసాద్, ల్వాల అజయ్, విజయ్, గందమల్ల, ప్రశాంత్, రాగిశెట్టి నరేశ్, ఎస్.సాంబశివ, కర్రెనవీన్, బావండ్లపల్లి సురేష్‌లు పాల్గొన్నారు.

సమాజంలో కవుల పాత్ర గురుతరమైనది

జిల్లా సహకార అధికారి సయ్యద్ కుర్షీద్



నవతెలంగాణ-మహబూబాబాద్

సమాజ నిర్మాణంలో సాంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో కవులపాత్ర గురుతరమైనదని జిల్లా సహకార అధికారి సయ్యద్ కుర్షిద్ అన్నారు.మానుకోట గ్రంథాలయంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఖుర్షీద్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ సంస్కృతి పరిరక్షించడంలో కవులు కీలక పాత్ర పోషించారని, సామాజిక జీవి అయిన కవి సమాజంలో జరుగుతున్న అనేక సంఘటలను పరిశీలిస్తూ అక్షర రూపంలో వ్యక్తీకరిస్తారని, సమాజాన్ని శాసించేది కదిలించేది కవేనన్నారు. కవితలో సారం ఉంటే పాటకు తప్పనిసరిగా ఆదరిస్తారన్నారు. కవిసమ్మేళనంలో పాల్గొన్నకవులను ప్రశంసాపత్రం ఇచ్చి శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి జి.విజయేందర్, సిహెచ్.రవి, రుద్రారం వీరేందర్, బి.లక్ష్మి, సత్యనారాయణ, కవిత, ఉష, నరేష్, సత్యనారాయణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

చీమలపాడు బాధితులను ఆదుకోవాలి

నవతెలంగాణ-గార్ల

కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమంలో బాణాసంచా వల్ల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారిని, గాయపడిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని న్యూడెమోక్రసి పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి కోటి రూపాయలు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, కాళ్ళ, చేతులు కోల్పోయిన వారికి 50 లక్షలు, గాయపడ్డ వారికి 25 లక్షల రూపాయలు ఇచ్చి, బాధితులందరికీ మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-మరిపెడ

కస్తూర్బా గాంధీస్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 25వ తేదీన పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ వీరబాబు అన్నారు. టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధన చారి బుధవారం బహుమతులు అందించారు. మరిపెడ కస్తూర్బా గాంధీస్కూల్ స్థాయి మొదటి, ద్వితీయ బహుమతులను డి.రమ, విహారికలకు యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనచారి అందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంపై అవగాహన ఉండాలని, చదువు అంటే భయాన్ని విడాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ పదో తరగతి టాలెంట్ టెస్ట్ విద్యార్థుల టాలెంట్ వెలికి తీయడం కోసం ఇలాంటి టెస్టులు నిర్వహించటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎన్‌హెచ్ అధికారుల కదలిక

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో నేషనల్ హైవే 365 రోడ్డు విస్తరణలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ పట్టించుకోలేదు. ప్రస్తుతం ఉన్న అధికారులలో కదలిక మొదలైంది అంబేద్కర్ విగ్రహం పునర్ ప్రతిష్టకు బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద నేషనల్ హైవే ఏఈ మదన్మోహన్ సమక్షంలో పనులు ప్రారంభించారు. గూడూరు ఎమ్మార్వో అశోక్ కుమార్, సర్పంచ్ నూనవతు రమేష్,టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చీదురు వెంకన్న, సింగుడాల వీరస్వామి,బోడ ఎల్లయ్య, హెచ్.శివకృష్ణ, నూకల అశోక్, నాగేలి శ్రీనివాస్, పసునూరి రత్నం, జున్ను సారయ్య, జున్ను రాజు తదితరులు పాల్గొన్నారు.





కంటి వెలుగును ప్రజలు వినియోగించుకోవాలి

నిలుకుర్తి గ్రామ సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని నిలుకుర్తి గ్రామంలో మూడు రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని దీనిని ప్రజలు ఉపయోగించుకోవాలని నీలకుర్తి సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కంటి వెలుగును ఆయన ప్రారంభించారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగులో ప్రజల భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కంటివెలుగు 3రోజులపాటు కొనసాగుతుదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామూర్తి, మెడికల్ ఆఫీసర్స్ డా.వాణి, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ ఎం.మాధవ్, షభానాఏఎన్ఎంలు కీర్తి, తులసి, ఆశ కార్యకర్తలు పార్వతీ, కైక, భార్గవి, ధనమ్మ. సునీత, విజయ, నజీమ, అంగన్వాడీ టీచర్స్ అరుణ, కనకమ్మ, శిరీష, ఉమ, గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె గాని నాగన్న, మాజీ సర్పంచ్ గాదెగాని మీనయ్య,జగదీష్, వెంకన్న, సిబ్బంది కృష్ణ, నాగన్న, చంద్రం ఫీల్డ్ అసిస్టెంట్ ఆకుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాలను సందర్శించిన ఎస్సై



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అత్యంత మారుమూల ఏజెన్సీ గ్రామాలైన మట్టేవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని దొరవారి తిమ్మాపురం నేలవంచ గ్రామాలను గూడూరు ఎస్సైలు రాణా ప్రతాప్, దిలీప్‌లు బుధవారం సందర్శించారు.అక్కడి గిరిజనులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.యువత చదువుపై దృష్టి కేంద్రీకరించాలని, మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. పోలీస్ 100 డయల్ పై అవగాహన పెంపొందించారు. మావోయిస్టు కదలికలు ఉన్నట్లయితే సమాచారం అందించాలని గిరిజనులకు సూచించారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని ఉప్పరగూడెం చెరువు కట్ట రోడ్డుపై పడిపోయిన పర్సును బాధితుడికి అందజేశారు. వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి రమేష్ చారి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా పర్సు పోయింది. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన పెంతల అశోక్‌కు దొరికింది. అందులో రూ. 4700, ఏటీఎం, పాన్ కార్డు, ఆధార్ కార్డులు ఉన్నాయి. పర్సులో ఉన్న ఫోన్‌నెంబర్‌కు సమాచారం అందించి, బుధవారం గ్రామ సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య సమక్షంలో బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌ను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్, బైన సాయి, ముస్కు రామన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు

ఏసీపీ దురిశెట్టి రఘుచందర్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీపీఆర్ నేర్చుకుంటే 50 శాతం మందిని బతికించొచ్చని, కార్డియాక్ అరెస్టుతో స్పృహ కోల్పోయిన వ్యక్తులను తిరిగి స్పృహలోకి తెచ్చేందుకు సీపీఆర్ విధానం ఎంతో అవసరమని, సీపీఆర్ నేర్చుకుని ప్రాణాలను కాపాడదామని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ దురిశెట్టి రఘుచందర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఉన్నతశ్రేణి ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బంది సమక్షంలో స్వయంగా సీపీఆర్ చేసి ప్రాముఖ్యతను వివరించారు. కాగా ఇటీవల సీపీఆర్ చేసి విలువైన ప్రాణాలు కాపాడిన సందర్భాలను వివరించారు.సీపీఆర్ అనేది ఆత్మీయులు,కుటుంబ సభ్యులకు వస్తే ముఖ్యంగా ఎంతో ఉపయోగపడుతుందని, అందుకే సీపీఆర్ నేర్చుకోవడం చాలా అవసరం అన్నారు. సడెన్ కార్డియాక్ అరెస్టుతో ఎంతో మంది తనువు చాలిస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ మనోధైర్యంతో ముందుకుసాగాలని, సీపీఆర్‌పై అవగాహన కలిగి, ఇతరుల ప్రాణాలు కాపాడటంలో ముందు వరుసలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాఘవేందర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్ కుమార్, వైద్య, పోలీస్ సిబ్బంది, ఆశాలు, పాల్గొన్నారు .

ఉరి వేసుకొని యువకుడు మృతి



నవతెలంగాణ-గార్ల

జీవితం పై విరక్తి చెంది మనస్తాపంతో ఉరేసుకొని యువకుడు మృతి చెందిన విషాద సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన హలావత్ మంగిలాల్ (25) అనే యువకుడు బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ హోటల్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగిలాల్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్ నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి పంపించినట్లు తెలిపారు. మృతిడి తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

'కంటి వెలుగు'తో అంధత్వ సమస్యలు పరిష్కారం



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమంతో ప్రజల అంధత్వ సమస్యలు పరిష్కారం అవుతాయని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో రెండో విడత 'కంటివెలుగు' శిబిరాన్ని సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పకుండా కంటి వెలుగు క్యాంపులో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచిత కంటి పరీక్షలతో పాటుగా ప్రభుత్వమే ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురళి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు సాయిని ఝాన్సీ రవి, వైద్యాధికారి ఝాన్సీ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్య క్షమాపణ చెప్పాలి : బొల్లేపల్లి కృష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాజకీయ భిక్షపెట్టిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య బేషరతుగా కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని ఏఐసీసీ సభ్యులు డాక్టర్ బొల్లేపల్లి క్రిష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజక వర్గ పరిధిలోని వెలేరు మండలం సోడషపల్లిలో జరిగిన ఆపార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే రాజయ్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బలమైన కార్యకర్తలు ఉన్నారు కాబట్టే, రాజయ్యకు 63వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. నియోజక వర్గంలో అనేక హామీలు ఇచ్చి, ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఈప్రాంత రైతుల మేలుకై దేవాదుల ప్రాజెక్టు చేపట్టింది కాంగ్రెస్సేనని వివరించారు. మరోసారి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేపూరి వినోద్ కుమార్, పార్టీ బ్లాక్ అధ్యక్షుడు బేతి జయపాల్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి,సంపత్, బత్తిని ఎళ్లగౌడ, బీసీ సెల్ మండలాధ్యక్షుడు చల్లా తిరుపతి, రత్నాకర్ రెడ్డి, నాగ బండి సంతోష్, నీల రాకేష్, ఓబీసీ జాయింట్ కో-ఆర్డినేటర్ కోల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

